
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 24 | సంచిక : 6 | ది. 28-2-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఆరేండ్లు పోటీకి అనర్హులను చేస్తే చాలు

● దోషిగా తేలితే జీవితకాల నిషేధం తగదు ● అది పార్లమెంట్ పరిధిలోని అంశం ● రాజకీయ నేతల క్రిమినల్ కేసులపై కేంద్రం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నేతలు రాజకీయ పదవులను చేపట్టకుండా జీవిత కాలం నిషేధించడం కఠిన చర్య అవుతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత విధానం ప్రకారం ఇటువంటివారిని ఆరు సంవత్సరాలపాటు అనర్హులను చేయడం సరిపోతుందని చెప్పింది. ఎంత కాలం అనర్హులుగా ప్రకటించాలనేది పూర్తిగా పార్లమెంట్ పరిధిలోని అంశమని తెలిపింది. దామాషా, సమంజసత్వ సిద్ధాంతాలను పరిగణనలోకి తీసుకుని, దోషిని ఎంత కాలం అనర్హుడిగా ప్రకటించాలి? అనే దానిని సభ నిర్ణయిస్తుందని వివరించింది. అడ్వకేట్ అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషను పై స్పందించిన కేంద్రం ఈ మేరకు అఫిడవిట్‌ను సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై కేసులను వేగంగా పరిష్కరించాలని, దోషులుగా నిర్ధరణ అయిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలని పిటిషనర్ కోరారు. పిటిషనర్ లేవనెత్తిన అంశాలు విస్తృత స్థాయి పర్యవసానాలు కలిగినవని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇవి పార్లమెంటు శాసన విధానం పరిది లోనివని చెప్పింది. అనర్హత వేటు వేయడానికి తగిన కారణాలను, దాని కాల వ్యవధిని నిర్ణయించ డానికి పార్లమెంటుకు రాజ్యాంగం అధికారం కల్పించిందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## నన్ను క్షమించండి.. ప్రధాని మోదీ ఎమోషనల్ ట్వీట్..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ఘనంగా ముగిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. 'ఐక్యత కోసం మహా యజ్ఞం పూర్తయిందని' ఆయన పేర్కొన్నారు. భక్తులు తమ తీర్థయాత్రలో ఎదుర్కొన్న అసౌకర్యాలకు ఆయన క్షమాపణలు కూడా తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఐక్యతా మహాకుంభమేళాలో మొత్తం 45 రోజుల పాటు జరిగిన ఈ ఒక్క పండుగ కోసం 140 కోట్ల మంది దేశప్రజలు విశ్వాసంతో ఏకతాటిపైకి వచ్చిన తీరు అపారమైనదని ట్వీట్‌లో తెలిపారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఫొటోస్ లేజర్ లైట్ షోతో ఎంతో అద్భుతంగా కనిపిస్తున్నాయి.

**66.21 కోట్లకు పైగా భక్తులు..** ప్రపంచంలోనే అతిపెద్ద జనసమూహమైన మహా కుంభమేళా, మహా శివరాత్రి నాడు ప్రయాగ్‌రాజ్‌లో ముగిసింది. చివరి రోజున, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించి ఓ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. పండుగ సందర్భంగా గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద 66.21 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానంలో పాల్గొన్నారని తెలిపారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో దేశ రాజకీయ నాయకులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు, బాలీవుడ్, టాలీవుడ్ ప్రముఖులతో సహా ప్రపంచ నలుమూలల నుండి ప్రజలు పవిత్ర త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు.

## సెల్‌లో నన్ను ఒంటరిగా ఉంచొద్దు: వల్లభనేని వంశీ



**విజయవాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ 3 రోజుల పోలీసు కస్టడీ ముగియడంతో విజయవాడ కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా వంశీ కోర్టులో కీలక వ్యాఖ్యలు చేశారు. జైలులోని సెల్‌లో తనను ఒంటరిగా ఉంచారని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. తనకు ఆస్తమా సమస్య ఉందని, ఆరోగ్య సమస్య వస్తే ఇబ్బందని తెలిపారు. తనతో పాటు సెల్‌లో మరొకరిని ఉంచాలని, భద్రతా పరంగా తనకు ఇబ్బంది లేదని కోర్టును కోరారు. ఇప్పటికే వంశీకి దగ్గరలో అటెండర్ సౌకర్యం కల్పించారు కదా అని న్యాయమూర్తి అడిగారు. సెల్‌లో మరొకరిని ఉంచేందుకు ఇన్‌ఛార్జి జడ్జిగా తాను ఆదేశించలేనని న్యాయమూర్తి తెలిపారు. సెల్‌లో ఏమైనా జరిగితే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించినట్టు సమాచారం. సెల్ మార్పు కోసం శుక్రవారం రెగ్యులర్ కోర్టులో మెమో దాఖలు చేయాలని వంశీ తరఫు న్యాయవాదికి సూచించారు. సెల్ వద్ద వార్డెన్‌ను ఉంచాలని జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశాలు జారీ చేశారు. వంశీ భద్రత దృష్ట్యా సెల్‌లో ఒంటరిగా ఉంచామని ప్రభుత్వ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఆరోగ్య పరిశీలనకు వార్డెన్‌ను ఏర్పాటు చేసేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అనంతరం విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

**కేసు తారుమారు చేయాలని చూశారు: ఏసీపీ..** సత్యవర్ధన్‌ను బెదిరించి కేసు తారుమారు చేయాలని చూశారని విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్ తెలిపారు. వంశీ, అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. "సీసీ కెమెరా ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు సేకరించాం. కోర్టు ఆదేశాలతో వంశీని 3 రోజులు ప్రశ్నించాం. కొన్నింటికి ఔనని.. మరి కొన్ని ప్రశ్నలకు జవాబివ్వలేదు. కనిపించని ఫోన్ గురించి అడిగితే తెలియదన్నారు. ఈనెల 12న హైదరాబాద్ నుంచి వచ్చి జగన్‌ను కలిసినట్టు వంశీ అంగీకరించారు. మాకు ఇంకా పూర్తి సమాచారం రావాల్సి ఉంది. మరోసారి వంశీతో పాటు ఇతర నిందితులను కస్టడీకి కోరుతూ పిటిషన్ వేస్తాం" అని ఏసీపీ తెలిపారు.

## ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం : సీఎం చంద్రబాబు

● పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం, మంత్రి నారా లోకేష్



**అమరావతి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య దేశంలో ఓటే అతిపెద్ద ఆయుధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అభిప్రాయాన్ని తెలపడానికి, ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడానికి ఓటు ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని గాదె రామయ్య - సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్ బూత్‌లో మంత్రి నారా లోకేష్‌తో కలిసి వెళ్లి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ ఓటు వేయడం అందరి బాధ్యత అని, దాన్ని హక్కుగా వినియోగించుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, దేశ ప్రతిష్టకు ఓటు బలంగా పని చేస్తుందన్నారు.

## ఏమైంది మైహోం భుజాకు.. వరుస ఘటనలో కొత్త వాదనలు!



**హైదరాబాద్,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన భవన సముదాయాల్లో ఒకటి "మైహోం భుజా". ఈ భారీ టవర్లలో పేరు ప్రఖ్యాతులున్న ప్రముఖులు మాత్రమే కాదు.. పలు కార్పొరేట్ కంపెనీలకు చెందిన అత్యున్నత స్థానాల్లో ఉన్న వారు.. పెద్ద ఎత్తున వ్యాపారాలు చేసేవారు.. బంగారు.. వజ్ర వ్యాపారాలు చేసే వారికి ఇందులో ఫ్లాట్లు ఉన్నాయి. నివాస భవన సముదాయంతో పాటు.. కొన్ని కమర్షియల్ ఫ్లాట్లు కూడా ఇందులో ఉన్నాయి. అత్యంత ఖరీదైన భవనాల్లో ఒకటిగా ముందు వరుసలో ఉన్న "మైహోం భుజా"కు ఇప్పుడు నెగిటివ్ ఇమేజ్ ఎక్కువ అవుతోంది.

**ఇటీవల కాలంలో కొన్ని ఆత్మహత్యలు..** అనుమానాస్పద మరణాలతో పాటు.. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లుగా ఆరోపణలు ఎక్కువ అవుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. రెండు వారాల క్రితం ఏపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే.. వైసీపీ నేత వల్లభనేని వంశీని ఆ రాష్ట్రానికి చెందిన పోలీసులు అరెస్టు చేయటం తెలిసిందే. ఆయన "మైహోం భుజా"లో ఉండేవారు. తాజాగా ప్రముఖ సినీ నటుడు కం వైసీపీ నేత పోసాని క్రిష్ణ మురళిని ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకోవటం తెలిసిందే. ఆయన కూడా "మైహోం భుజా" నివాసి కావటంతో ఈ భవన సముదాయం గురించిన ఆసక్తికర చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలోనూ.. వాట్సాప్ గ్రూపుల్లోనూ నడుస్తోంది. తరచు ఏదో ఒక సంచలన ఉదంతానికి కేరాఫ్ అడ్రస్ గా "మైహోం భుజా" నడుస్తోంది. అదే సమయంలో అనూహ్య విషాదాలు కూడా ఇక్కడ చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి వేళ.. "మైహోం భుజా" వాస్తు సరిగా లేదా..? అన్నది చర్చగా మారింది. వేలాది కోట్ల రూపాయిలతో నిర్మించిన ఈ భారీ భవన సముదాయంలో ఆ మాత్రం జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మిస్తారా..? అన్నది ప్రాథమిక ప్రశ్నగా చెప్పాలి. అయితే.. వరుసగా ఒకే పార్టీకి చెందిన ఇద్దరి ప్రముఖుల అరెస్టుకు ఒకే భవనం కావటంతో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాత్రం చెప్పక తప్పదు. అంతేకానీ.. వాస్తుదోషం లాంటి మాటల్ని పిచ్చ లైట్ గా తీసుకోవాల్సి ఉంది. వందలాది కుటుంబాలు ఉండే ఈ భారీ భవన సముదాయంలో హైప్రొఫైల్ వ్యక్తులు ఉండటం.. రాజకీయ పరిణామాలతో జరిగే అరెస్టులకు.. వాస్తుకు ఏ మాత్రం లింకు లేదన్నది నిజమైనప్పటికీ.. వాస్తు దోషం మాటను విన్నంతనే ఉలిక్కిపడేలా మారిందని చెప్పాలి. ఏమైనా.. పోసాని అరెస్టుతో మరోసారి మైహోం భుజా మరోసారి వార్తల్లోకి ఎక్కిందని చెప్పక తప్పదు. తాజా వాదనల పుణ్యమా అని.. "మైహోం భుజా"లో ఇంకెవరు వైసీపీకి చెందిన వారు ఉన్నారన్న ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## మంగళగిరి శివరాత్రి వేడుకల్లో స్వామివారి రథాన్ని లాగిన నారా లోకేశ్

● భక్తులతో కలిసి స్వామి వారి రథాన్ని లాగిన నారా లోకేశ్ ● గంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వేడుకలు ● 200 మీటర్ల మేర రథాన్ని లాగిన నారా లోకేశ్




**విజయవాడ, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో జరిగిన శివరాత్రి వేడుకల్లో భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీ గంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ జరిగిన రథోత్సవంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి రథం వద్ద మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ తర్వాత భక్తులతో కలిసి 200 మీటర్ల దూరం రథాన్ని లాగారు. లోకేశ్ ట్వీట్ శివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళగిరిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవంలో పాల్గొన్నానని లోకేశ్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. భక్తుల శివనామ స్మరణ, అశేష జనసందోహం మధ్య రథాన్ని లాగానని పేర్కొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం కృష్ణాయపాలెంలోని అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొన్నానని తెలిపారు. విశ్వేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. వేద పండితులు తనకు ఆశీర్వచనాలు అందించారని, స్థానికులతో కలిసి ఫోటోలు దిగానని పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు : సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబ డులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి కచ్చితంగా తెలియదు.. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగింది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## బ్లాక్ మెయిలింగ్‌కు భయపడే వ్యక్తిని కాదు : కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్‌కు తాను భయపడే వ్యక్తిని కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిసంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్స్ అంటూ సీఎం రేవంత్ కామెంట్ చేశారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పని చేస్తున్నారని, మెట్రో సహా ఇతర ప్రాజెక్టులను పూర్తి చేస్తే తనకు పేరుస్తుందనే కేంద్ర కేబినెట్ అడ్డుకుంటున్నారని మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ అన్నారు. తాజాగా ఆ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తెలంగాణ కు సీఎం రేవంతా లేకపోతే నేనా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని అడిగి పోయిన ఎన్నికల్లో హామీలు ఇచ్చారా అని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి గాలి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ కు తాను భయపడే వ్యక్తిని కాదని కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను అడ్డుకున్నట్లుగా నిరూపించే దమ్ము రేవంత్‌కు ఉందా అని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని కానీ నెపం నాపై నెడుతున్నారని ఆరోపించారు. రేవంత్ సీఎం కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కిషన్ రెడ్డి అన్నారు.

## శ్రీశైలం, నాగార్జున సాగర్ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి: ఏపీ, తెలంగాణలకు కేఆర్ఎంబీ

● తాగునీటికి మొదటి ప్రాధాన్యతను ఇస్తూ పంటలను దృష్టిలో పెట్టుకోవాలని సూచన ● వినియోగ మట్టానికి 60 టీఎంసీలకు పైగా నీరు ఉందని వెల్లడి ● ఉన్న కొద్ది నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచన




**హైదరాబాద్/ అమరావతి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోని నీటిని ఉభయ తెలుగు రాష్ట్రాలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పంటల సాగును దృష్టిలో ఉంచుకుని నీటిని వినియోగించుకోవాలని చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలోని బోర్డు నిర్ణయించింది. ఈ బోర్డు సమావేశం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇతర ఇంజినీర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటి వినియోగంపై ఈ సమావేశంలో చర్చించారు. మే నెలాఖరు వరకు తెలంగాణ రాష్ట్రానికి 63 టీఎంసీల నీరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, 55 టీఎంసీల నీరు అవసరమని ఆయా రాష్ట్రాలు కోరాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో వినియోగ మట్టానికి 60 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉంది. అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు సూచించింది. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి పరిస్థితిని సమీక్షించుకుంటూ ముందుకు సాగాలని తెలిపింది.


### దస్తావేజు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, న్యూరాజీవ్‌నగర్, ప్లాటు నెం.1946 కాపురస్తురాలు పల్లి శ్రీనివాసరావు గారి భార్య పల్లి కుమారి అను నేను మా ఇంటిలో ఉంచిన విజయవాడ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం.2042/2006గా రిజిస్ట్రీ కాబడిన సేల్‌డీడ్ ఒరిజినల్ దస్తావేజు మరియు కొన్ని కాగితములు 2024వ సంవత్సరం ఆగస్టు నెలలో వచ్చిన విజయవాడ బుడమేరు వరదలలో కాగితములు పాడైపోయి, పూర్తిగా చినిగిపోయినవి అని తెలియజేయుచున్నాను. ఇందుకు భిన్నముగా పై దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందు మూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.6304951366

# సేవా కార్యక్రమాలతో సంతృప్తి




కాకినాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : పేదలకు చేసే సేవా కార్యక్రమాలతో ఎనలేని సంతృప్తి లభిస్తుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. సిఎస్ఆర్ కమిటీ చైర్మన్ (హర్యానా) యోగేందర్ సింగ్ భాటి జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు,కడప జిల్లా కమ్మ అధ్యక్షులు దొడ్డపనేని శేషాద్రి నాయుడు,స్వామి చేతుల మీదుగా పేదలకు అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో 1007వ రోజు భోజన వసతి కల్పించారు. కడప జిల్లా కమ్మ అధ్యక్షులు సోదరులు దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ మిత్రుడు యోగేంద్ర సింగ్ భాటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.సుబ్బు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో ఆయన జన్మదిన వేడుకలు జరగడం సంతోషం కలిగించిందన్నారు.సుబ్బు మాట్లాడుతూ సిఎస్ఆర్ కమిటీ చైర్మన్ హర్యానా యోగేంద్ర సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపాక నాగబాబు అన్నపూర్ణ ఫిరోజ్ సలీం ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షరాస్యులు ఓటు వేసి స్ఫూర్తిని చాటాలి

- ప్రజాస్వామ్యం ఇచ్చిన ఓటు హక్కును వినియోగించుకోవాలి
- గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో సతీమణి జ్ఞానేశ్వరి తో కలసి ఓటు వేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్




గన్నవరం,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : ఎమ్మెల్సీ పోలింగ్ లో భాగంగా గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన సతీమణి జ్ఞానేశ్వరితో కలసి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు అని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా ఓటు వేసేందుకు ముందుకు రావాలని అన్నారు. అక్షరాస్యులు ఓటు వేసేందుకు ముందుకు వస్తే ప్రజాస్వామ్యం ప్రభవిల్లుతుందని చెప్పారు. ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు ఓటు.. ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఓటింగ్ శాతం ఎక్కువ వచ్చేలా ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేయాలని యార్లగడ్డ సూచించారు.

# కూటమి అభ్యర్థి గెలుపు తథ్యం:ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరులో ఎన్నికల పోలింగ్ సరళిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం పరిశీలించారు. జి.కొండూరు జెడ్పి హైస్కూలు వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు ఏర్పాటు చేసిన సహాయక శిబిరాలను సందర్శించారు.ఎన్నికలు ప్రశాంతం గా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపు తథ్యమన్నారు.

# పెనుగంచిప్రోలులో 144 సెక్షన్: ఎస్ ఐ.అర్జున్..



పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పెనుగంచిప్రోలు లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ ఐ. అర్జున్ తెలిపారు, అదనపు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పెనుగంచిప్రోలు పరిధిలో 1 పోలింగ్ బూత్, పోలింగ్ స్టేషన్లో ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్కు 100 మీటర్ల లోపు వ్యాపార దుకాణాలు మూసివేయాలన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు ను వినియేగించుకున్న వేల్పుల దంపతులు..



పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, రాష్ట్ర నెట్ కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్రవైసిపి అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ దంపతులు మరియు వారి కుమార్తె యువ న్యాయ-ంవాది చిరంజీవి వేల్పుల స్వర్ణ పద్మ తేజ వినియోగించుకున్నారు.

# ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ మంత్రి నెట్టెం, ఎమ్మెల్యే శ్రీ రామ్



పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పెనుగంచి ప్రోలు లోని పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ జరుగుతున్న తీరును మాజీ మంత్రి ఎన్ టి ఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం. రఘు రామ్,జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మరియు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కాకాని శ్రీనివాసరరావు లతో కలిసి పోలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యకర్తలతో కలిసి భోజనం చేసారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, చంచు రమేష్, కాసాని శ్రీనివాసరరావు, కొత్తపల్లి. సతీష్ కుమార్,కొలిపాక బ్రాహ్మం,చింతా వెంకటేశ్వరరావు, లగడపాటి, ప్రవీణ్,జామ ఆనందరవు,ముళ్లపాటి. రాము,ఉపాధ్యాయులు. ముక్క సత్యనారాయణ, వేగినేటి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



కృత్తివెన్ను,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండలం చిన్నగొల్లపాలెం గ్రామంలో ఇటీవల ఒక కుటుంబం యొక్క ఇల్లు మొత్తం అగ్ని ప్రమాదం బారిన పడి ఇల్లు కోల్పోంయిన సంగతి విధితమే . గ్రామస్తులు బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సూరగాని బ్రహ్మం నకు తెలియజేయగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుక్కల నారాయణ డీసీ చైర్మన్ బొర్రా కాశి మరియు ఇతర బీసీ సంఘ నాయకులకు తెలియపరచగా సూరగాని ఏసుబాబు టీచర్ కాసాని బాలాజీ పెద్ది బాలాజీ మల్లవోలు రాకేష్ మొదలగు వారంతా సూరగాని బ్రహ్మం మరియు కుక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులను ఇచ్చి 6000 రూపాయల నగదును అందించారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను కలిసి అగ్ని ప్రమాద విషయం తెలియపరచి వారికి స్థలం మంజూరు చేయాల్సిందిగా కోరినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు

# స్వామివారిని దర్శించుకున్న బూరగడ్డ



కృత్తివెన్ను,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : మండలంలోని కృత్తివెన్ను గ్రామంలో కొలువుయి ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు ఈ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామివారి a ఆశీస్సులు అందరికి ఉండాలని అన్నారు. అనంతరం కృత్తివెన్ను అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద కూనసాని నాగబాబు సేవా దృక్పథంతో తన తల్లి కృష్ణవేణి జ్ఞాపకార్థం గ నిర్వహించుచున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో బూరగడ్డ వేద వ్యాస్ పాల్గొని భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు పూజా కార్యక్రమం మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాల్లో బూరగడ్డ తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

# సమైక్య ప్రెస్ క్లబ్ ఘన సమానం



విస్సన్నపేట,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణ కార్యక్రమాలలో భాగంగా కమలాకర సుస్వర సినీ సంగీత బృందం ఆర్గనైజర్ మేడ కమలాకర్ దంపతులకు సమైక్య కుల ఆధ్వర్యంలో ఘనస మండలం నిర్వహించారు. ఇటు మీడియా రంగంలో అటు రాజకీయాలలో మ-రోవైపు గో సంరక్షణ కొరకు పోరాడే మానవతావాది కమలాకర్ కు సన్మానం చేయటమంటే ప్రతిభకు సన్మానం చేసినట్లేనని క్లబ్ సభ్యులు అన్నారు.

# మాజీ జెడ్.పి.టి.సి అన్నపూర్ణ కు పితృ వియోగం



అమలాపురం,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : అయినవిల్లి మండలం మాజీ జెడ్.పి.టి.సి. గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ తండ్రి గనిశెట్టి గోవిందరాజులు(83)ఈ ఉదయం పరమపదించారు. అమలాపురం యస్.కె.బి.ఆర్ కాలేజీలో బి.ఎ. ఆనర్స్ చదివిన గోవిందరాజులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అకౌంట్స్ జనరల్ ఆఫీస్ హైదరాబాద్ లో పనిచేశారు.దీర్ఘ కాలంగా హెూమియో,వాస్తు,విద్య,వివాహ సంబంధ విషయాలలో కోనసీమ వ్యాప్తంగా ఎందరో ప్రజలకు అందుబాటులో వుంటూ,ఉచిత సేవలు అందించారు. వీరికి భార్య, కూమార్తె(కాశీ అన్నపూర్ణ)వున్నారు.గురు వారంఉదయం వీరి భౌతిక కాయాన్ని స్వగృహం ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామంలో పలువురు సందర్శించి నివాళులర్పించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

- సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా

అమరావతి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు మార్చి 01 2025 నుండి మే 31,2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా గురువారం ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఫిబ్రవరి 28,2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 01,2025 నుండి మే31,2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని తెలిపారు.

# 65.1 శాతం పోలింగ్ నమోదు



విస్సన్నపేట,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 65.1% పోలింగ్ నమోదైనట్లు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తెలిపారు. ఉదయం నుండి హెల్ప్ డెస్క్ ద్వారా రెవెన్యూ ఆధ్వర్యంలో ఏ ఒక్క ఓటరు ఇబ్బంది పడకుండా తగు సేవలను ఆన్లైన్ ద్వారా రెవెన్యూ సిబ్బంది అందించడం జరిగింది అని ఆమె చెప్పారు. ఎన్నికలు జరిగే సమయంలో ఆర్డిఓ మాధురి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓట్లు వినియోగించుకున్న రాజకీయ నాయకులు మీడియా ప్రతినిధులు



విస్సన్నపేట,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో కృష్ణ గుంటూరు ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ మొదటి ప్రాధాన్యత ఓటును రాజకీయ నాయకులు మీడియా సోదరులు వినియోగించుకున్నారు. తిరువూరు నియోజవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్ సుధారాణి దంపతులు విస్సన్నపేట ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ తదితరులు వినియోగించుకున్నారు.

# ఎన్నికల ఏర్పాట్ల పర్యవేక్షణలో ఎంపీ సానా సతీష్ బాబు

కాకినాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కాకినాడ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి తుని, ప్రత్తిపాడు, పిఠాపురం,పెద్దాపురం, కాకినాడ,కాకినాడ రూరల్ తదితర నియోజకవర్గాలకు వెళ్లారు.ఎన్నికలకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తరపున పరిశీలనకు వెళ్ళారు.కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి తెదేపా,జనసేన నేతలు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సరళి ఏవిధంగా ఉండబోతుందో విచారించారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులంతా తప్పనిసరిగా పోలింగుకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. పట్టభద్రులను చైతన్యపరిచే విధంగా ఏ విధమైన ప్రచార శైలి నిర్వహించారో ఆరా తీశారు. కూటమి ప్రభుత్వంపై నిరుద్యోగులు సానుకూల దృక్పథంతో ఉన్నారని,ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం తథ్యమని స్పష్టం చేశారు.గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ శాతం భారీగా పెరిగిందని. పారిశ్రామికీకరణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని నిరుద్యోగులంతా అవగాహనకు వచ్చారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జగ్గంపేటలో ఎమ్మెల్యే నెహ్రూ తనయుడు జ్యోతుల నవీన్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ),జనసేన పార్టీ పిఠాపురం ఇన్ఛార్జి మరెడ్డి శ్రీనివాస్ తదితరులను ఆయా ప్రాంతాల్లో ఎంపీ సానా సతీష్ బాబు కలిసారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి



కాకినాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : తూర్పు – పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియల భాగంగా కాకినాడ శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 106లో మధ్యాహ్నం సాధారణ పౌరులతో కలిసి క్యూలైన్ లో నుంచుని ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 98 కేంద్రాలను ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ అంతా ప్రశాంతంగా సాగుతుందన్నారు. కాకినాడ కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహాశీల్దారు వి.జితేంద్ర ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హన్నుని సత్కరించిన కృష్ణా మిల్క్ యూనియన్



పెడన,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : పెడన పట్టణ పాలఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూమ్ (హన్ను )ని జిల్లా మిల్క్ యూనియన్ సత్కరించింది. యూనియన్ వజ్రోత్సవాలను జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీనియర్ పాల సంఘం అధ్యక్షులను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సత్కరించారు. గుడ్లవల్లేరు మిల్క్ చిల్లింగ్ సెంటర్ పరిధిలో నలుగురు అధ్యక్షులను సన్మానించగా వీరిలో హన్ను ఒకరు. ఈ సందర్భంగా మెమొంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా పాలకవర్గం సభ్యుడు అర్జ వెంకట నగేష్ తో పాటు ఇతర డైరెక్టర్లు కూడా ఉన్నారు.

# బైక్ ను ఢీ కొట్టిన డిసిఎం ట్రక్

- బైక్ పై ఉన్న ఇద్దరు టెన్త్ విద్యార్థులలో ఒకరు మృతి. మరొక విద్యార్థికి గాయాలు




జి.కొండూరుఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనం (బైక్)పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న డి సి ఎం ట్రక్ ఢీ కొట్టడంతో ఒక విద్యార్థి తీవ్ర రక్త గాయలతో అక్కడకక్కడే మృతి చెందగా మరొక విద్యార్థికి కాలు విరిగిన ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం కందులపాడు అడ్డరోడ్డు సమీపంలోని మినీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద విజయవాడ- విసన్నపేట ఆర్ అండ్ బి రహదారిపై గురువారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హెచ్ ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పొనుగుమాటి శ్రీనివాసరావు కుమారుడు నాగచైతన్య (15),సరిపల్లి రామారావు కుమారుడు విష్ణు (14) వెలగలేరు గ్రామ శివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతు న్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా పాఠశాలకు గురువారం సెలవు కావడంతో బైక్ పై విద్యార్థులు సరదాగా బయటకు వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.మృతి చెందిన విద్యార్థి నాగచైతన్య కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



ఆగిరిపల్లి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) : ఈరోజు ఆగిరిపల్లి లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల తహసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్ పరిశీలనలో ప్రశాంతంగా జరిగాయి, గ్రాడ్యుట్స్ తమ తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ క్రమంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన దివ్యాంగుడుని తహసిల్దార్ ఓటరు చేపట్టుకొని పోలింగ్ కేంద్రంలోనికి తీసుకుని వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి సహకరించారు. ఈ సంఘటనను గమనించిన పలువురు తహసిల్దారుని అభినందించారు.ఈ పోలింగ్ బూత్ లో మొత్తం ఓట్లు 1650 ఉండగా 72% ఓల్ అయినవి అందులో పురుషులు 50% స్త్రీలు 22% పోవులైనవి. పోలింగ్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.

# ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**ఎన్నికల పోలింగ్ బూత్ అధికారి ఆకుల రవి**



**తొర్రూర్ ఫిబ్రవరి 27 (వార్తా ప్రభ)**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఫిబ్రవరి 27 కావడంతో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జెడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బూత్ నెంబర్ 47 కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్స్, తొర్రూర్ మండల పరిధిలో ఉపాధ్యాయ 315 మంది ఉండగా అందులో పురుషులు 221, మహిళలు 94 మంది ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికల బూత్, అధికారి ఆకుల రవి అన్నారు, ఉదయం పోలింగ్ మొదలైన నుండి సాయంత్రం ముగింపు సమయం 4 గంటల వరకు, 308 పోల్ అయినట్లు తెలిపారు. పోల్ అయిన ఓట్లలో పురుషులవి 218 మహిళలు ఓట్లు 90 పోల్ కావడం జరిగిందని, ఆయన తెలిపారు. 7 ఓట్లు మాత్రమే పోల్ కాలేదని ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఆయన పత్రికకు వివరాలు వెల్లడించారు.

# కవి, గాయకులు దరువు అంజన్న కు మాతృ వియోగం

**అంతక్రియలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, కళాకారులు, జర్నలిస్టులు**





**కుత్బుల్లాపూర్ఏ ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** కవి,గాయకులు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలిత అమ్మ గత 2 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గాజుల రామారం ద్వారాకనగర్ లో వారి నివాసంలో బుదవారం మృతి చెందారు. అంత్యక్రియల్లో పలువురు ప్రముఖులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ, తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృధ్వీరాజ్, జర్నలిస్ట్ నాయకులు ఇస్మాయిల్, దరువు ఎల్లయ్య, వరంగల్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.వై.గిరి, కాళోజి టీవీ చైర్మెన్ శ్రీనివాస్, ఆర్ టీవీ ఇంచార్జి ముషం శ్రీనివాస్, శివుపల్లి రాజేశం, మోహన్ బైరాగి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కవులు, కళాకారులు, జర్నలిస్ట్ లు పలువురు మేధావులు అంతక్రియల్లో పాల్గొని పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం దరువు అంజన్న కు మనో ధైర్యాన్ని ఇచ్చి అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉన్నారు. ఈ అంత్యక్రియలు గాజులరామరం డివిజన్ ఎచ్.ఏ.ఎల్ కాలనీ హిందూ శ్మశాన వాటికలో జరిగాయి.

# గౌతమ్ డివిజన్ పరిధిలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

**జలమండలి జిఎం అశోక్ రెడ్డికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వినతి**



**మల్కాజిగిరి : ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గౌతమ్ నగర్ డివిజన్ లోని వేసవికాలంలో గౌతమ్ నగర్, వాణి నగర్, ఏకలవ్య నగర్, వ యాదవ నగర్ తదితర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న భూగర్భ సమస్యలు, మంచినీటి సమస్య లు పరిష్కరించాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఖైరతాబాద్ జలమండలి జిఎం అశోక్ రెడ్డికి గురువారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ వేసవికాలంలో గౌతమ్ నగర్ డివిజన్లో మంచినీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ ప్రజలు గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నారని తెలిపారు. గౌతమ్ నగర్ డివిజన్లో అన్ని కాలనీలలో రోజు విడిచి రోజు మంచినీటిని సరఫరా చేసి ఉపయోగం లో లేని బోర్ వెల్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్

**బెల్లంపల్లి ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం తన ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అయన కోరారు. ఎన్నికల అధికారులు కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని అయన సూచించారు.

# మహాదేవుని కృపాకటాక్షాలు ప్రజలపై అన్నివేళలా ఉండాలి

**● కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు.**





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్ లో గల శివాలయం దేవాలయంలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, పరమేశ్వరునికి అభిషేకం చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం. శివుడికి అత్యంత ఇష్టమైన రోజు , శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షల తో,జాగారం తో వేడుక చేసుకుంటారు.ఆ పరమ శివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహా శివరాత్రి రోజు అని,ఉపవాసాలు,జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి.ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ..మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేశారు.అదేవిధంగా శివుడు మహా తపస్వి,లోక క్షేమం కోసం చేసే తపస్సు అది, ఏ మంచి పని అయిన దీక్ష తో ఓ తపస్సులా ఆచరించాలని దేనికి చలించరాదు అని,ఈ విశిష్టతనే శివతత్వం బోధిస్తుంది అని,శివ శబ్దం మంగళాత్మకం అని,అందుకే శివుడు అనే పేరు ఎన్నో శుభాలను సూచిస్తుంది.శుభాలన్నీ గుణాలే,అనేక గుణాలకు నిలయుడైన వాడు శివుడు,ఆయనను లోకమంతా ఆరాదిస్తుంది అని,శివ నామాన్ని జపిస్తుంది,ఆయన దర్శనం కోసం తపిస్తుంది అని, ఇదే శివతత్వం అని మహా శివరాత్రి పర్వదిన ప్రత్యేకం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ప్రకాష్ గౌడ్, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రియాల్టర్ల అక్రమ వెంచర్ దందాకు అడ్డుకట్టపడేనా?

**● అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు ● వెంచర్ ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమి నుండి అక్రమ మట్టి రవాణా ● చోద్యం చూస్తున్న మండల రెవెన్యూ అధికారులు**



**తొర్రూర్ ఫిబ్రవరి 27(వార్తా ప్రభ)** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గోపాలగిరి గ్రామంలో వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. వెంచర్ పేరిట సాగు భూములలో అక్రమ వెంచర్లు ఏర్పాటు, కొరకు ప్రభుత్వ భూమి నుండి,అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి, లే అవుట్లను అధికారుల అండదండలతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ అంశంపై రెవెన్యూ అధికారులు కానీ పంచాయతీ అధికారి గాని చూచి చూడనట్టు ఉండడం చెర్చనీ అంశంగా మారింది. దాదాపు పది నుంచి 20 ట్రాక్టర్లుతో మట్టి తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆ ప్రాంతానికి రాకపోవడం, పలు అనుమానాలకు తావిస్తోంది, దీనికి కారణం అధికారులకు ముడుపులు ముట్టాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రియాల్టర్ల అక్రమ నయా రియల్ ఎస్టేట్ దందాకు అధికారుల ఉదాసీనతే కారణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై రియల్ ఎస్టేట్ వ్యాపారులపై జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ మట్టి తరలిస్తున్న రియాల్టర్లకు అనుమతులు ఉన్నాయా**

అక్రమంగా ప్రభుత్వ స్థలం నుండి మట్టిని తరలిస్తున్న రియాల్టర్లకు ఏమైనా అనుమతులు ఉన్నాయా అని తహశిల్దార్ శ్రీనివాసును,అడుగగా,లేవని చెప్పుకుంటూ తన దృష్టికి ఇప్పుడే వచ్చిందని చెప్పడం హాస్యస్పదంగా మారింది. గత రెండు రోజుల నుండి అక్రమంగా మట్టి దందా రియాల్టర్లు చేస్తున్నారని ఆర్ ఐ కి తెలపడం జరిగిందని ఎందుకు ఈ దందాను ఆపలేకపోతున్నారని పత్రిక, ప్రతినిధి,ప్రశ్నించగా, మేము ఎన్నికల హడావుడిలో ఉన్నామంటూ సమాధానం దాటవేయడం విశేషం.

## అనుమతులు లేని అక్రమ మట్టి దందాపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం

**తొర్రూరు మండల తహశీల్దార్ శ్రీనివాస్**



గోపల గిరి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి నుండి మట్టిని తరలించినట్టుగా తనకు సమాచారం అందిందని ఈ అంశంపై న్యాయవిచరణ చేపట్టి, అక్రమంగా తరలించిన మట్టిని సీజ్ చేసి మట్టిని తరలించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు వెల్లడించారు.

# పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కె.యం. ప్రతాప్





**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి సందర్భంగా గురువారం సూరారం కాలనీలో గల శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవానికి అలాగే కుత్బుల్లాపూర్ గ్రామంలో గల పాత శివాలయంలో జరిగిన శ్రీ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి, ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలను తెలియజేశారు. ఆ పరమశివుడు ప్రజలందరిని చల్లగా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ సలహాదారులు నందగోపాల్, అధ్యక్షులు రవీందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మోహన్ రాజు, కార్యదర్శి రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సభ్యులు వెంకట్,నవీన్ రెడ్డి, జయరాం. కుత్బుల్లాపూర్ గ్రామం పాత శివాలయం ప్రధాన అర్చకులు విజయ్ కుమార్ జోషి,ప్రవీణ్ కుమార్ జోషి, గ్రామస్తులు ఉల్పి సత్తయ్య, బండి మహేందర్ గౌడ్, ఉల్పి వెంకటేష్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, శాతూరు మహేష్, ఊరడి మల్లికార్జున్, మహంకాళి మేస్త్రి, బోయిన సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు- ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27 (వార్తాప్రభ)**మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి వ్యవహరించవద్దని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని.నస్పూర్ మంచిర్యాల కేంద్రాల్లో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన మండిపడ్డారు ఓటు వేసిన ఓటర్లు బాహటంగా భాజపా గెలుస్తుందని చెబుతుండడంతో ఓటమిని ఒప్పుకోలేని కాంగ్రెస్ నాయకులు గందరగోళం సృష్టించాలని ఉద్దేశంతో పోలీసుల సాయంతో నస్పూర్ లో సుగుణాకర్ ఎస్ఐ భాజపా కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం తోపాటు పోలీస్ స్టేషన్ కు తరలించడం మంచిది కాదని ఆయన అన్నారు.అదేవిధంగా గోదావరిఖనిలో న్యాయవాదులు భాజపాకు మద్దతుగా ఉండడంపై గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి న్యాయమూర్తు లతో దురుసుగా వ్యవహరించడం పై ఆయన మండిపడ్డారు అధికార పార్టీ అండదండలతో అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టబద్రుల ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో భాజపా బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని విషయాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ గుండాలు కేంద్రాల్లో అలజడి సృష్టించడం ఓటర్లకు డబ్బులు పంచడం చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలన గమనించిన మేధావి వర్గమైన పట్టభద్రులు ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కారం కావాలంటే శాసనమండలిలో గొంతు ఎత్తి నిలదీయాలన్న భాజపా అభ్యర్థులే సరైన వారిని గుర్తించి ఓటు వేశారని ఆయన అన్నారు ప్రెస్ మీట్ కార్యక్రమంలో విజయ్ మటొలియ,శివ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# ఓటు వేయడం హక్కు, బాధ్యత!!

**● ఓటు నాయకులను ఎన్నుకునే శక్తిని ఇస్తుంది ● ఓటు నాయకులను జవాబుదారీగా ఉంచుతుంది ● జైపూర్ ఎస్సై గాలిపెల్లి నాగరాజు**



**పెద్దపల్లి/ రామగుండం: ఫిబ్రవరి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**ఓటు వేయడం హక్కు, బాధ్యత అని జైపూర్ ఎస్సై గాలిపెల్లి నాగరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం రామగుండం జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్సై మీడియాతో మాట్లాడారు. ఓటు నాయకులను ఎన్నుకునే శక్తిని ఇస్తుంది అని తెలిపారు. ఓటు నాయకులను జవాబుదారీగా ఉంచుతుంది అని అన్నారు. ప్రతి ఓటు ముఖ్యమైనదని తెలిపారు. మనకి, మన సమాజానికి, మన దేశానికి మనం రుణపడి ఉన్న విధి ఓటు హక్కు వినియోగించుకోవడం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్యూటీలో ఉన్న ఎస్సై యూనిఫామ్ పై వచ్చి ఓటు వినియోగించుకోవడం కొసమెరుపు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం - కోలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్ ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప మైనారిటీ వారు 1వ తేదీన రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా కాలనీలోని మస్జిద్ అభివృద్ధి కొరకు గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు. అనంతరం హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మస్జిద్ అభివృద్ధి కోసం పాటుపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మైనారిటీ అధ్యక్షులు అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి, శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం





**నిజాంపేట్ ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి సందర్భంగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం, శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం లో వెలసినటువంటి శివలింగానికి గురువారం ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27 (వార్తాప్రభ)**జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు.20 పోలింగ్ లొకేషన్లో 39 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ మరియు విద్యావంతుల ఎన్నికలు.400 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు.ఆదిలాబాద్ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంది.సాయంత్రం ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు బందోబస్తు కొనసాగుతుంది.

# ఎడిటోరియల్

## వైసీపీని కాపాడేసిన లేడీ మెంబర్..

ప్రతిపక్ష వైసీపీలో లేడీ లీడర్లు చాలా మంది ఉన్నారు. అయితే.. అధికారంలో ఉన్నప్పుడు భారీ ఎత్తున రెచ్చిపోయిన వారు.. పార్టీ అధికారం కోల్పోయాక.. దాదాపు సైలెంట్ అయ్యారు. వాసిరెడ్డి పద్మ, పోతుల సునీత వంటి ఫైర్ బ్రాండ్లు పార్టీనుంచి రిజైన్ చేశారు. ఇక, మాజీ మంత్రులు రోజా, తానేటి వనిత వంటి వారు అప్పుడప్పుడే మీడియా ముందుకు వస్తున్నారు. మిగిలిన వారిలో మేకతోటి సుచరిత సహా.. పలువురు సైలెంట్ అయిపోయారు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా వైసీపీకి బలమైన గళం అన్నట్టుగా వరుదు కళ్యాణి కనిపిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ఆమె పేరు చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఇంకా చెప్పాలంటే.. వైసీపీలోనే సగం మందికి ఆమె ఎవరో కూడా తెలియదంటే ఆశ్చర్యం వేస్తుంది. కానీ, తాజాగా జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన మండలిలో ఆమె విజృంభించారు. దీంతో ఒక్కసారిగా మీడియా పతాక శీర్షికల వరకు వరుదు కల్యాణి ఎగబాకారు. మండలిలో బలమైన గళం వినిపించడతోపాటు.. ప్రభుత్వాన్ని పదే పదే ప్రశ్నించారు. ముఖ్యంగా గవర్నర్ ప్రసంగంలోని లోపాలను ఆమె ప్రశ్నించడంతో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడినట్టయింది. ఉద్యోగాల కల్పనపై గవర్నర్ చేసిన ప్రసంగంలోని లోపాలను వాస్తవానికి సీనియర్ నాయకుడు.. బొత్స సత్యనారాయణ ప్రస్తావించాలని అనుకున్నారు. కానీ, ఆయన ఎఫెక్టివ్‌గా ప్రశ్నించలేక పోయారు. దీంతో మైకు అందుకున్న వరుదు కల్యాణి.. సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా తెలుగు-ఇంగ్లీషు మీడియంపైన చర్చ వచ్చినప్పుడు.. మంత్రి నారా లోకేష్‌కు గట్టిగా బదులిచ్చారు. ఇక్కడ రాజకీయాలతో పనిలేకుండా.. ఒక సభ్యురాలిగా ఆమె చూపిన దూకుడు.. సంధించిన ప్రశ్నలు వంటివాటిని పరిగణనలోకి తీసుకుంటే.. వైసీపీకి బలమైన నాయకురాలు లభించినట్టు అయింది. వరుదు కల్యాణికి నెటిజన్ల నుంచి బలమైన సపోర్టు తొలిసారి లభించడం ఇక్కడ విశేషం. నమస్తే మేడం మండలిలో మీరు మాట్లాడిన మాటలు మీరు చూపిన చొరవ మీరు చూపిన ధైర్య సాహసాలు, మొత్తం వైయస్సార్సీపి క్యాడర్ కు మంచి బూస్ట్ ఇచ్చింది. ఈరోజు నుంచి మేము మనస్ఫూర్తిగా మీ ఫ్యాన్ గా మారిపోయాను, అని నెటిజన్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేవలం నెటిజన్ల నుంచే కాదు.. సభలో కూటమి సభ్యుల నుంచి కూడా వరుదు కల్యాణికి రాజకీయాలకు అతీతంగా గుర్తింపు లభించడం విశేషం. కూటమి పార్టీల్లోనూ వరుదుపై చర్చ సాగింది.

## పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకొన్న ఎమ్ ఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంవన్ టౌన్ గాంధీజీ హైస్కూల్ లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు హక్కును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. ఎస్. బేగ్ వినియోగించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకొని మంచి మనసున్న వారిని ఎన్నుకోవాలి పిలుపునిచ్చారు.

## ఓటు హక్కును వినియోగించుకొన్న జనసేన మహిళా నాయకురాలు తిరుపతి అనూష

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఎన్నికల్లో జనసేన పార్టీ మహిళా నాయకురాలు తిరుపతి అనూష, జనసేన పార్టీ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విజయవాడలోని ఓటింగ్ కేంద్రానికి చేరుకుని ఆమె ఓటు హక్కును ఉపయోగించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ, విద్యావంతులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలని, ప్రజాస్వామ్యంలో తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ప్రజాసేవకు అంకితమై పనిచేసే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని, ఇది మంచి నాయకత్వాన్ని ఎంచుకునే అవకాశమని తిరుపతి అనూష అన్నారు.



## అక్షర ప్రబోధం

ఎక్కువైతే నష్టము
పొలమున కలుపు మొక్కలు
చిన్న చిన్న లోపాలు
బ్రతుకున ప్రమాద ఘంటికలు
నెమలమ్మ అందమే!
కాళ్లే వికారమే!
కోకిల గొంతు తీపి!
రంగు చూడ నలుపు!
చూడు గురువిందకు మచ్చ
ఇక గులాబీకి ముల్లు
లోపాలు సహజమే!
వాటి వాటి నైజమే!
జీవితాన మచ్చలు
దిద్దుకుంటే మాన్యులు




లేదంటే మాత్రము
అవుతారోయ్! పుచ్చులు

**–గద్వాల సోమన్న**,ఎమ్మిగనూరు

# రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి పరీక్షలే

- ఎనిమిది నెలల కూటమి పాలనకు పట్టభద్రులు వేసేది ఎన్ని మార్కులో....
- మంత్రులు సీనియర్ తెదేపా నాయకులు స్వయంగా పర్యవేక్షణలు

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి కి అగ్నిపరీక్ష లాంటిదే...చదుతున్న విద్యార్థులకు వారి వారి తెలివితేటలు బట్టి మార్కులు వేసే ఉపాధ్యాయులు ఎనిమిది నెల్ల ఎన్డీయే కూటమి ప్రభుత్వానికీ తమ తమ ఓట్లు ద్వారా ఎన్ని మార్కులు వేయనున్నారో...అలాగే పట్టభద్రులు ఎటు మొగ్గారో రాష్ట్రవ్యాప్తంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో గురువారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిగాంధీజీ మున్సిపల్ హై స్కూల్ వద్ద గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంని కూటమి నాయకులు స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మంత్రిసత్య కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ,కొనకళ్ళ బుల్లయ్య,రాష్ట్ర పోలీసు హౌజింగ్ బోర్డు మాజీ చైర్మన్ నాగుల్ మీరా,రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ,బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన నాయకులుఅమ్మిశెట్టి వాసు, రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్డూండి రాకేష్ ,తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్ బీజేపీ పశ్చిమ కార్యాలయం కార్యదర్శిపత్తిపాటి శ్రీధర్ ల బృందం ఎన్నికల బూత్ లని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర చంటి, 53 వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ, 51 వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్ , 48 వ డివిజన్ జనసేన నాయకులు అత్తులూరి పెద్ద బాబు , 49 వ డివిజన్ కార్పొరేటర్ బొల్లా



విజయ్ కుమార్ , డివిజన్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇన్చార్జెస్ , యూనిట్ ఇన్చార్జెస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డిసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం సర్కిల్ 3 పరిధిలోగల మహానాడు రోడ్డు చివర గల బళ్ళం వారి వీధిలో ఉన్న గుంట తిప్ప ఔట్ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ ల లో నిరంతరం డీసెల్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తూ ఉండాలని, వర్షం పడిన రోడ్డుపైన నీరు నిల్వ ఉండకుండా వర్షపు నీరు సైడ్ డ్రైన్ లలో ప్రవాహం ఉండేటట్టు చూసుకోవాలని. అధికారులు పర్యవేక్షిస్తూ మైనర్, మీడియం, మేజర్ డ్రైన్ లను నిరంతరం డీసిల్టింగ్ చేస్తుండాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాహనాలను, సిబ్బందిని పెంచి వర్షాకాలం రాకముందే నగరంలో డీసిల్టింగ్ ప్రక్రియ మొత్తం పూర్తి అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. ఈ పర్యటనలో సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో ఉన్న మరమ్మతులన్ని పూర్తి చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్మశాన వాటికలో ఉన్న మరమ్మతులన్నీ పూర్తి చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం కండ్రిక జంక్షన్,ఇన్నర్ రింగ్రోడ్ వద్దగల హిందువుల, ముస్లింల, క్రైస్తవుల స్మశాన వాటికలన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటికలో కావలసిన సౌకర్యాలన్ని ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న సౌకర్యాల్లో ఎటువంటి మరమ్మతులు ఉన్నా త్వరితగతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని. ప్రజలకు అవసరమయ్యే మరుగుదొడ్లు , నీటి సరఫరా, షెడ్ ఏర్పాటు చేయాలని, ప్రాంతం మొత్తం పరిశుభ్రంగా ఉంచుటకు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# ఓటు హక్కు వినియోగించుకున్న కేశినేని శివనాథ్ దంపతులు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పటమట రైతు బజార్ వద్ద గల కోనేరు బసవపున్నయ్య చౌదరి హై స్కూల్ లో కేశినేని శివనాథ్, సతీమణి కేశినేని జానకి లక్ష్మి తో కలిసి సాధారణ ఓటర్స్ లాగా క్యూ లైన్ లో నిలబడి ఓటు వేశారు. ఎన్నికల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లును పరిశీలించిఎంపీ కేశినేని శివనాథ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికల అధికారులను కోరారు.

# ఇబ్రహీంపట్నంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**67.57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపిన అధికారులు**





**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్న సమయానికి ఉప్పొందుకొని పోలింగ్ ముగిసే సమయానికి 67.57 శాతం నమోదు అయినట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది. పోలింగ్ కేంద్రమైన డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల వద్ద పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు. పూర్తి భద్రత ఏర్పాట్ల మధ్య పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఊపిరిపించుకున్న అధికారులు. పోలింగ్ ప్రాణమైన కొద్దిసేపటికి తమ ఓటు వేరే వారు వేసారంటూ ఎన్నికల అధికారికి మహిళా ఫిర్యాదు చేసింది. పోలింగ్ సిబ్బందితో మాట్లాడి టెండర్ ఓటు వేయించిన ఎలక్షన్ ఆఫీసర్లు. బాధ్యతగా టెండర్ ఓటు వేసిన పాటిబండ్ల జ్ఞానదీప్తి. పోలింగ్ పూర్తయిన తర్వాత పూర్తి భద్రత ఏర్పాట్ల మధ్య బ్యాలెట్ బాక్స్ లను సీల్ చేసి తరలించారు.

## రథోత్సవం సందర్భంగా నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూపు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాశివరాత్రి రెండో రోజు రథోత్సవం సందర్భంగా గురువారం నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెనాల్ రోడ్లు వినాయకుడి గుడి దగ్గర 2 వేల మంది భక్తులకు లడ్డూ, తీపి బూందీ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకి సహకరించిన దాతలు అందరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు. ఈ కార్యక్రమంలోనూకల మురళి ఫ్రెండ్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, వక్కలగడ్డ అమర్,వందనపు శ్రీనివాసరావు, పెరుమాళ శ్రీమన్నారాయణ, తొండేపు రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో ఓటేసిన జి కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ :కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో గురువారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీ గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 82 లో ఓటు వినియోగించుకున్న సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు.

## ఈ శిలాఫలకంపై వైసీపీ నాయకుల ఫొటోలకు ఎన్నికల కోడ్ వర్తించదా..?

**తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్ సూటి ప్రశ్న**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉద్యాన వనాలు, మార్నింగ్ వాక్ ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాల్లో రాజకీయ నాయకులు బొమ్మలు, విగ్రహాలకు ఎన్నికల కోడ్ అంటూ ముసుగులు వేశారు అంతా భాగానే వుంది. కానీ ఓటేయ్యాల్సిన పట్టభద్రులున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, కళాశాలల్లో శిలాఫలకంపై వున్న వైసీపీ నాయకుల బొమ్మలు అధికారులు ముసుగు వేయకుండా ఎందుకు వదిలారని తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావులాహ్ విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ ఐన గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ ఆవరణలో వైసీపీ నాయకుల ఫోటోలు అధికారులకు కనబడని వైనాన్ని ఎత్తిచూపుతూ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లాహ్ ఎన్నికల అధికారుల వైఫల్యంపై ఆవేదన వ్యక్తంచేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఆకుల శ్రీనివాస్ కుమార్





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం విద్యాధరపురం లోని మైలపల్లి పోలీస్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటును వేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో కీలకమైన హక్కు అని ఆయన అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

## రైల్వే కోడూరులో పోసానికి వైద్య పరీక్షలు

**అన్నమయ్య, ఫిబ్రవరి 27: (వార్తా ప్రభ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెకు సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళి తరలించారు. బుధవారం న్న రాత్రి గచ్చిబౌలిలో పోసాని అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. పోలీసులు గురువారం ఉదయం ఓబులవారిపల్లె పోలీస్టేషన్కు తీసుకెళ్లారు. ఉదయం రైల్వేకోడూరు ప్రభుత్వాస్పత్రిలో పోసానికి వైద్య పరీక్షలు జరిపించారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎన్నిక

## దాదాపు 69 శాతం పోలింగ్

**మచిలిపట్నం ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి కృష్ణ- గుంటూరు పట్టభద్రుల ఎన్నికల ప్రశాంత వాతావరణ ముగిసాయి. కట్టుదిట్టమైన పోలీసుల బందోబస్తు నడుమ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. విజేతలు ఎవరనేది కృష్ణా -గుంటూరు పట్టభద్రులు ఫలితాలను ఎన్నికల పోలింగ్ బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తంగా భద్రపరిచారు. మరి కొన్ని రోజులలో విజేతలు ఎవరనేది , అభ్యర్థుల భవిష్యత్తు తేలనుంది.కృష్ణ -గుంటూరు పట్టభద్రుల ఎన్నికలో ప్రధాన పోటీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కేఎస్ లక్ష్మణ్ రావు మధ్య ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కృష్ణ- గుంటూరు పట్టభద్రులు ఎన్నిక సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఎన్నికల పోలింగ్ శాతం (సేకరించ సమయం 4 గంటలు) 68.02 శాతం గా నమోదయింది.కృష్ణాజిల్లాలో 63 వేల 114 మంది పట్టభద్రులు ఓట్లు కలిగి ఉన్నారు. దీనిలో జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోనే దాదాపుగా 15 వేల పట్టభద్రులు ఓట్లు కలిగి ఉన్నారు. జిల్లావ్యాప్తంగా పోలైన



మొత్తం ఓట్ల సంఖ్య 31 వేల255 మంది కాగా పురుషులు 17 వేల 779, మహిళలు 13వేల 476 మంది తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మచిలీపట్నం నగరంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హైనీ హై స్కూల్ లో పట్టభద్రుల ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బందరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ స్వాతి హైని స్కూల్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గనుల, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హిందూ కళాశాలలో పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు పేర్ని కిట్టు తన ఓటు హక్కును హిందూ కళాశాలలో వినియోగించుకున్నారు. పివిఆర్ మాల్ యజమాని రామ్ నితీష్ సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ నందు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శరత్ చంద్ర తన ఓటు హక్కును హైని హైస్కూల్ నందు వినియోగించుకున్నారు. అలానే వేముల భాను సుస్మిత తన ఓటు హక్కును సెయింట్ ఫ్రాన్సిస్ స్కూలు నందు వినియోగించుకున్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ హైని హై స్కూల్లో తన విలువైన ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలైన ఓట్లు బ్యాలెట్ బాక్స్ లలో భద్రపరిచే బ్యాలెట్ బాక్స్ లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య నోబుల్ కళాశాలకు తరలించారు.

## మీర్జాపురం గ్రామంలో మద్యం బాటిళ్లు స్వాధీనం




**నూజివీడు: ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో రూరల్ పోలీసులు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నూజివీడు డిఎస్పి కేవీపీఎన్ వి ప్రసాద్ ఆదేశాల మేరకు నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ ఆధ్వర్యంలో నూజివీడు ఎస్సై లక్ష్మణ్ బాబు నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో ముగ్గురు యువకులు అక్రమంగా మద్యం సీసాలను కలిగి ఉన్న సమాచారాన్ని అందుకున్న ఎస్ఐ, సిబ్బంది ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి 227 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా నూజివీడు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం సీసాలను కలిగి ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు రూరల్ మండల పరిధిలో ఎవరైనా అక్రమ మద్యం బాటిళ్లు నిల్వ ఉంచినా, మద్యం రవాణా చేసినా, అమ్మకాలు జరిపినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమముగా మద్యం అమ్మే వారి యొక్క సమాచారాన్ని నూజివీడు రూరల్ ఎస్సై యొక్క ఫోన్ నెంబర్ 9440796440 కు గాని డయల్ 112 కు సమాచారాన్ని అందించాలన్నారు. సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని నూజివీడు రూరల్ ఎస్సై లక్ష్మణ్ బాబు తెలిపారు.

## డేటా సెంటర్లతో నీరు, విద్యుత్ కొరత

**బెంగళూరు**, ప్రపంచంలో టెక్నాలజీ శరవేగంగా అభివృద్ధి చెందితోంది. మానవుడి అవసరాలకు మించి జరుగుతోంది. సాంకేతికత పెంచుకుంటూ వెళ్తున్నప్పటికీ అది కలిగించే సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదు. అలాంటి వాటిలో డేటా సెంటర్లు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా డేటా సెంటరర్ల ఏర్పాటు చేసేందుకు కూడా వివిధ సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇలాంటి డేటా సెంటర్ల ఏర్పాటుతో అనేక సమస్యలు వస్తాయని పోరాటాలు చేస్తున్న వాళ్లు కూడా ఉన్నారు.ఇదే ఇష్యూను బెంగళూరులో జరిగిన 'ఎంట్రప్రెన్యూర్ టెక్ ఢ ఇన్నోవేషన్ సమిట్ - 2025'లో మాజీ మంత్రి కేటీఆర్ లేవనెత్తారు. టెక్నాలజీకి రెండు వైపు పదును ఉంటుందని దాన్ని వాడుకోవడంలోనే కాకుండా దాని నుంచి వచ్చే సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక అభివృద్ధి పర్యావరణానికి హాని జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ఈ విషయాల గురించి చెబుతూనే ప్రతి రోజూ భారీగా డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని వాటి మూలంగా వచ్చే సమస్యలను మాత్రం ఎవరూ అడ్రెస్ చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో భారీగా విద్యుత్, వాటర్ అవసరం అవుతాయని కేటీఆర్ తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుతో కలిగి దుష్ప్రయోజనాలపై అధ్యయనం ఉండటం లేదని ఇది ప్రమాదకరమని అన్నారు. ఐఓటీ, మొబైల్ యాప్‌లు, డేటా స్టోరేజ్ రోజురోజుకు పెరుగుతోందని దఇది పర్యావరణానికి కేడు చేస్తాయో ఆలోచించాలన్నారు. వాటికి విరుగుడు చర్యలు కూడా తీసుకోవాలని సూచించారు. యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ మే 2021 నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ డేటా విపరీతంగా పెరుగుతుందని దీని కారణంగా 2010తో పోలిస్తే 146 రెట్లు పెరుగుతుందని అంచనా వేశారు. సర్వర్లు, రౌటర్లు, స్టోరేజ్ సిస్టమ్‌లు, క్లౌడ్-ఆధారిత కంప్యూటింగ్, డిజిటల్ స్టోరేజ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ గేమింగ్, స్ట్రీమింగ్ మ్యూజిక్, సినిమాలు, డేటా అనలిటిక్స్, ఇతర సేవలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. అందుకే డేటా సెంటర్ మరిన్ని అవసరం అవుతాయని చెబుతున్నారు. గ్లోబల్ డేటా బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ అయిన ూబిజీబితిబబిజీ.ఇనీఎ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం డేటా సెంటర్ పరిశ్రమలో యుఎస్ ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఈ డేటా సెంటర్ల నిరంతరం పని చేస్తూ ఉండాలి. భారీ భవనాల్లో ఉండే ఈ డేటా కేంద్రాలను కూల్ చేయడానికి భారీగా నీరు, విద్యుత్ అవసరం. నీరు రెండు రకాలుగా ఇక్కడ అవసరం అవుతుంది. డేటా సెంటర్లు పని చేయడానికి అవసరమైన విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి అవసరవు?తంది. రెండు సర్వర్లు, ఇతర డేటా సెంటర్ పరికరాల నుంచి వెలువడే వేడిని కూల్ చేయడానికి యూజ్ చేస్తారు. ఇలా డేటా సెంటర్‌లకు నీటిని వినియోగించడం వల్ల ఆ ప్రాంతాల్లో వాటర్ క్రైసిస్ వస్తోంది. అందుకే చాలా దేశాల్లో వీటికి వ్యతిరేకంగా ఉద్యమాలు వస్తున్నాయి. డేటా సెంటర్‌ల కోసం ఎంత నీరు వినియోగిస్తున్నారు అనేది మాత్రం ఇంత వరకు ఎవరూ చెప్పలేదు. కానీ ది డాల్స్, ఒరెగాన్‌లో, సుదీర్ఘమైన న్యాయ పోరాటం తర్వాత గూగుల్ డేటా సెంటర్లు 355 మిలియన్ గ్యాలన్లకు పైగా వినియోగిస్తోందని తేలింది. కానీ అందుకు తగ్గట్టుగా పర్యావరణాన్ని పరిరక్షించే చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. ఇలా బింధువులుగా ఉన్న ఉద్యమాలు రేపటి భవిష్యత్‌లో మరింత ఉద్ధృతం అయ్యే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇదే అంశాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. పర్యావరణాన్ని, సాంకేతికతను అనుసంధానించి అభివృద్ధి జరగాలని అభిప్రాయపడ్డారు.

## నిమ్రా దంతవైద్య కళాశాలలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):-**స్థానిక నిమ్రా దంత వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో నిమ్రా దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాహిత్య రెడ్డి మాట్లాడుతూ విజయవంతమైన దంత వైద్యులుగా రాణించాలంటే సబ్జెక్టుపై తగిన అవగాహన, క్లినికల్ నైపుణ్యాలు, వ్యక్తిగత క్రమశిక్షణ ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు. తెలియచెప్పారు. తమ కళాశాలలోని అధ్యాపకులు సబ్జెక్టు బోధన, క్లినికల్ ట్రైనింగ్ తో పాటుగా విద్యార్థులు ప్రొఫెషనల్ బిహేవియర్, పాజిటివ్ యాటిట్యూడ్ అలవరుచుకోవడంలో కూడా మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు తమ అధ్యాపకులకు, సీనియర్లకు తగిన గౌరవం ఇస్తూ వారినుంచి అవసరమైన మార్గదర్శనం పొందాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు. విద్యా, సంస్కృతిక, క్రీడా తదితర విభాగాలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా మొదటి మరియు




రెండవ సంవత్సరం విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నిమ్రా వైద్యకళాశాల డీన్ డాక్టర్ కృష్ణ మూర్తి, నిమ్రా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామలా దేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శివరంజన్, దంతవైద్య కళాశాల పరిపాలనాధికారి అఫ్జల్, నిమ్రా ఎడ్యుకేషనల్ సొసైటీ పరిపాలనాధికారి జెరేమియా, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల రథోత్సవాన్ని ప్రారంభించిన ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 : (వార్తా ప్రభ ప్రతినిధి)**మహాశివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం శ్రీకన్యకాపరమేశ్వరి రథం పై శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల రథోత్సవం కార్యక్రమాన్ని నగర పోలీసు కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో భక్తులు,పోలీస్ అధికారులు తో కలసి రధాన్ని లాగే కార్యక్రమమం లో పాల్గున్నారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ ఈ రథోత్సవ కార్యక్రమంలో సిబ్బంది అందరూ ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి తమ సూచనలు సలహాలు అందించారు. అనంతరం రథోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫైర్ మరియు అంబులెన్స్ వాహనాలను పరిశీలించారు. ఈ రథోత్సవం కార్యక్రమం లో పాల్గున్న పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు మాట్లాడుతూ...వేదమంత్రాలు, మేళతాళాలు, కళానృత్యాలు, కోలాటాల మధ్య భక్త జనసందోహంతో,ఊరేగింపు సందడిగా నేత్రపర్వంగా జరిగిందిని, అందరికి ఆ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివారు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటుగా డి.సి.పి.లు గౌతమి షాలి , కృష్ణమూర్తి నాయుడు , ఏ.డి.సి.పి.లు గుణ్ణం రామ కృష్ణ , ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది నగర ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఇబ్రహీంపట్నంలో పోలింగ్ సరళిని పరిశీలించిన మంత్రి
- సత్యకుమార్ యాదవ్ ఎమ్మెల్యే కృష్ణప్రసాద్





**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 27(వార్తా ప్రభ ప్రతినిధి):-**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పరిశీలించారు. ఇబ్రహీంపట్నంలోని జాకీర్ హుస్సేన్ కళాశాల సమీపంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఓటర్ల సహాయక శిబిరాలను గురువారం సందర్శించారు. వీరితో పాటు ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల పరిశీలకురాలు, ఆంధ్రప్రదేశ్ మాదిగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లు విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు.కూటమి బలపరిచిన అభ్యర్థికి ఓటేస్తే గ్రాడ్యుయేట్లకు న్యాయం చేస్తారని,కూటమి సాధించిన విజయాలతో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు సునాయసం అయిందన్నారు .నిరుద్యోగుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు బాధ్యతగా స్వీకరించారు.ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో శాంతియుత వాతావరణంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఓటర్లు అందరూ వారి ఓటు హక్కును ప్రజాస్వామ్య బద్ధంగా స్వేచ్ఛగా వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అన్నారు. ఓటర్లకు సహాయపడుతున్న కూటమి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న చిత్తూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

**భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

**తిరుపతి, ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయం రానున్నారని, సీఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం ఏఎస్ ఏల్ లో ( ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల మార్చి 1న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి చిత్తూరు జిల్లాలో గంగాధర నెల్లూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటానికి హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్లనున్నారనీ, తిరిగి మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మన్నే, ఏఎస్పీ లు శ్రీనివాస రావు, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాది ఎమ్ వి రాజారామ్ చేతులు

## మీదుగా జెడ్ అండ్ ఎస్ బాషి హలీమ్ ప్రారంభం





**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 27 : (వార్తా ప్రభ ప్రతినిధి)**పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ఉపవాసాలు చేసే ముస్లిం సోదరుల సౌకర్యార్థం హలీం స్టాల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని హైకోర్టు న్యాయవాది ఎమ్ వి. రాజారామ్ అన్నారు. గురువారం సాయంత్రం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పంజా సెంటర్లో రంజాన్ మాసం సందర్భంగా షేక్ బాషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెడ్ అండ్ ఎస్ బాషి హలీమ్ ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సర్వ మానవ సౌభ్రాతత్వంగా మానవాళి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యక్షంగా 200 కుటుంబాలు హలీం స్టాళ్లు ద్వారా జీవనోపాధి పొందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా జెడ్ అండ్ ఎస్ హాలీమ్ స్టాల్ నిర్వాహకులు షేక్ భాషి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అత్యంత నాణ్యమైన హలీం, హలీం అనుబంధ ఆహార పదార్థాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హలీమ్ అండ్ ఫాలుదా స్టాల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్ డి .అన్వర్,కార్యదర్శి అబ్దుల్ సల్మాన్, ఉపాధ్యక్షులు సయ్యద్ సలీమ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ లో సినీహీరో సందీప్ కిషన్ సందడి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాను నటించిన మజాకా విజయవంతం అయిన సందర్భంగా సినీ హీరో సందీప్ కిషన్ విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన జగన్మాత దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందచేసారు. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ తాను నటించిన 30 వ చిత్రమైన మజాకా చిత్రానికి థియేటర్ లో మంచి రెస్పాన్స్ వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు థియటర్ లో నవ్వుతు సినిమాను ఎంజాయ్ చేస్తున్నారని చెప్పారు. సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో దుర్గమ్మను దర్శించుకునేందుకు విజయవాడ వచ్చానని సందీప్ కిషన్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ప్రస్తుతం కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ కుమారుడు జై సన్ సంజయ్ దర్శకత్వం వహిస్తున్న సినిమాలో నటిస్తున్నట్లు చెప్పారు.అలాగే నెట్ ఫ్లిక్స్ లో ఒక వెబ్ సిరీస్, అమెజాన్ లో ఫామిలీ మెన్ సీజన్ 3 లో చేయబోతున్నట్లు పేర్కొన్నారు.....

## రెడ్డిగూడెం లో 72.02 %ఓటింగ్



**రెడ్డిగూడెం ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండలం జిల్లా పరిషత్తు హై స్కూల్ నందు జరిగిన ఉమ్మడికృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి కె .మాధురి, తహసీల్దార్ జె.సుశీలా దేవి , తహసిల్దార్ రెడ్డిగూడెం వారితో కలిసి నెం. 67 మరియు 68 లను పరిశీలించారు .. పోలింగ్ సక్రమముగా జరుగులాగున పోలింగ్ అధికారులకు , ఏజంట్లకు తగు సూచనలు ఇచ్చియున్నారు. దీనిలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. కాగా పోలింగ్ స్టేషన్ 67 లో 782 మందికి 575 మంది, 68 లో 794 మందికి 560 మంది మొత్తం 1135 మంది ఓటు హక్కును వినియోగించుకొని యున్నారు.

# ఐశ్వర్య మీనన్.. సన్నని నడుముతో హై వోల్టేజ్ వైబ్



టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్న ఐశ్వర్య మీనన్ మరోసారి స్టన్నింగ్ లుక్స్‌తో మెరిసింది. తాజాగా ఆమె పర్పుల్ కలర్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో ఫోటోషూట్ చేయగా, ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్టన్నింగ్ స్టైలింగ్, పెర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో ఆమె అందాలను మరింత హైలైట్ చేస్తూ లైమ్‌లైట్‌లోకి వచ్చేసింది. అభిమానులు ఆమె లేటెస్ట్ లుక్‌ను చూసి ఫిదా అవుతున్నారు. పర్పుల్ కలర్ స్లీవ్‌లెస్ టాప్, హై-వైస్టెడ్ ట్రౌజర్స్‌లో ఐశ్వర్య సింపుల్‌గా ఉండేలా స్టైలింగ్ చేసినా, అది ఓ గ్లామరస్ టచ్‌ను తెచ్చింది. ఆమె మేకప్, సన్‌లైట్‌లో మెరుస్తున్న అందం మరింత ఆకర్షణగా మారాయి. కెమెరా ముందు వయ్యారంగా పోజులిస్తూ తన గ్లామర్ యాంగిల్స్‌ను ఎలివేట్ చేయడం, ఆమె ఫోటోషూట్‌లో ప్రత్యేకత. ఇటీవల ఐశ్వర్య మీనన్ తెలుగు, తమిళ, మలయాళ పరిశ్రమల్లో వరుసగా అవకాశాలు అందుకుంటోంది. 'స్పై' చిత్రంలో నిఖిల్ సిద్ధార్థ్‌తో కలిసి నటించిన ఆమెకు నటిగా మంచి గుర్తింపు దక్కింది. కానీ ఆ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో సక్సెస్ కాలేకపోయింది.. ప్రస్తుతం మలయాళంలో 'బజూక' అనే సినిమాతో బిజీగా ఉండగా, తెలుగులో మరో ప్రాజెక్ట్ కోసం చర్చలు జరుగుతున్నట్లు టాక్. ఈ ఫోటోలు చూసిన అభిమానులు, నెటిజన్లు ఆమె అందాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. స్టన్నింగ్ గ్లామర్..అంటూ కామెంట్స్ పెడుతుంటే, మరికొందరు ఆమెకు తెలుగులో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నారు. స్టైలిష్ అండ్ బోల్డ్ లుక్స్‌తో హాట్ టాపిక్ అవుతున్న ఐశ్వర్య, టాలీవుడ్‌లో మరో ఛాన్స్ దక్కించుకుంటుందేమో చూడాలి.

# సొంత గుర్తింపు కోసం శ్రుతిహాసన్ నిజాయితీ



వరుసగా రెండుసార్లు ప్రేమలో వైఫల్యం, నటిగా ఆరంభం ఫ్లాపులు ఎదురైన తర్వాత కూడా శ్రుతిహసన్ అగ్ర కథానాయికగా పరిశ్రమలో ఎదిగింది. స్టార్ హీరోల సరసన వరుసగా అవకాశాలు అందుకుంది. ఇటీవల ఈ భామ మూడు బ్లాక్ బస్టర్లలో అవకాశాలు దక్కించుకుంది. కంబ్యాక్ లో ఈ మూడూ తనకు సంతృప్తికరమైన ఫలితాన్ని అందిం చాయి. ఆ మూడు సినిమాలు వీరసింహారెడ్డి, వాల్టెయిర్ వీరయ్య, సలార్: పార్ట్ వన్ - సీజ్ ఫైర్. సలార్ 2 తర్వాత రజనీ-లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లోని కూలి చిత్రంలో నటిస్తోంది. అలాగే విజయ్ సేతుపతి తో కలిసి ట్రైన్ అనే ప్రయోగాత్మక చిత్రానికి సంతకం చేసింది. దళపతి విజయ్ తదుపరి చిత్రం జననాయక న్‌లో శ్రుతి ఓ కీలక పాత్రను పోషిస్తుందని కూడా ఊహాగానాలు చెలరేగాయి. దిగ్గజ నటుడు కమల్ హాసన్ కుమార్తె అయినా కానీ, తండ్రి పేరును ఉపయోగించుకునేందుకు శ్రుతి పూర్తిగా వ్యతిరేకం. తన తండ్రిని గుర్తించినంతగా తనను గుర్తించరనే భయం తనకు ఉంది. అందుకే తాను చదువుకునేప్పుడు.. కెరీర్ ప్రారంభించిన రోజుల్లో తండ్రి పేరును ఎక్కడా ఉపయోగించలేదని తెలిపింది. అలాగే స్నేహితులకు తన ఐడెంటిటీని కూడా చెప్పేదానిని కాదని వెల్లడించింది. కమల్, సారికల గురించి ప్రజలకు తెలిస్తే వారి గురించి మాట్లాడుతారు కానీ, తన గురించి ఎవరైనా మాట్లాడుతారా? అని కూడా శ్రుతి ఆందోళన చెందింది. తన స్నేహితులకు ఫేక్ ఐడెంటిటీని పరిచయం చేయడం ద్వారా కూడా తప్పించుకుంది. అయితే కథానాయిక అయ్యాక మాత్రం అజ్ఞాతవాసాన్ని దాచలేకపోయింది. అయినా నటిగా తనదైన ముద్ర వేసి ముందుకు సాగేందుకు చాలా హార్డ్ వర్క్ ను ఆశ్రయించింది. ఇప్పుడు అగ్ర కథానాయిక హెూదా వెనక తన కృషి పట్టుదల అసాధారణమైనది.

# తెలుగు హీరోయిన్ కి జపానోళ్ల ఫుడ్ ఇష్టం!



తెలుగు హీరోయిన్ రీతూవర్మ సుపరిచితమే. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చి ప్రేమ ఇష్క్ కాదల్ తో హీరోయిన్ గా ప్రమోట్ అయింది. తెలుగులో ఇప్పటికే చాలా సినిమలు చేసింది. కోలీవుడ్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అవుతుంది. మజాకాసినిమాతో నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇందులో అమ్మడు సందీప్ కిషన్ కి జోడీగా నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాగా ఇష్టపడి తినే ఫుడ్ ఏది? అంటే జనీస్ ఫుడ్ అంటూ షాకిచ్చింది. జపనీస్ ఫుడ్ ఎలా అలవాటుగా మారింది? అన్నది చెప్పలేదు గానీ అమితంగా ఇష్టపడి తినే ఫుడ్ అదేనంటూ చెప్పుకొచ్చింది. ఆతర్వాతే పప్పు, అప్పడం, రైస్ కు రెండవ ప్రాధాన్యత ఇచ్చింది. సాధారణంగా తెలుగు ప్రజలకు రైస్ అలవాటు. ఏ హీరోయిన్ అయినా పప్పు...అన్నం గురించి మాట్లాడుతారు. తప్పితే బిర్యానీ అంటారు. తొలి ప్రాధాన్యత రైస్ కిచ్చి రెండవ ప్రాధాన్యత ఇతర రకాల ఫుడ్స్ కి ఇస్తుంటారు. కానీ రీతూవర్మ డిఫ రెంట్. ఒక్కసారి రీతూవర్మ పాస్ట్ లోకి వెళ్తే పెళ్లి చూపులు సినిమాతో ఓవర్‌నైట్ సెన్సేషన్‌గా మారింది. అటుపై ఎవడే సుబ్రహ్మణ్యం, కేశవ, టక్ జగదీశ్, వరుడు కావలెను, ఒకే ఒక జీవితం' లాంటి హిట్ చిత్రాలను ఖాతాలో వేసుకుంది. గ్లామర్‌తో పాటు యాక్టింగ్‌తోనూ అభిమానులను ఆకట్టుకుని పాపులర్ అయింది. ఈ అమ్మడు పుట్టి పెరిగింది హైదరాబాద్ లోనే. మిస్ హైదరాబాద్ రన్నరప్‌గా నిలిచింది. మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ పూర్తి చేసింది. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి. ఈ నేపథ్యంలోనే మోడలింగ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.

# రాందేవ్ రావు లో డెర్మాటలజీ ఈ.ఎన్.టీ. క్యాంప్

## ఆదివారం ఉదయం 9 నుంచి 2 గంట వరకు.

## రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 28(వార్తాప్రభ):** కూకట్ పల్లి రాందేవ్ రావు అస్పత్రి లో ఉచిత డెర్మాటలజీ ఈ ఎన్ టీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు ఓ ప్రకటన లో తెలిపారు. వచ్చే నెల 2 వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు క్యాంప్ జరుగుతుంద న్నారు.ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్ . శ్వేత డాక్టర్ డి లావణ్య లు ఏ వైద్య శిభిరాన్ని పర్యవేక్షణ చేస్తారన్నారు. డాక్టర్ల సలహమేరకు అవసరమైన వారి కు సి టి స్కాన్ రూ. 1000, ఎం ఆర్ ఐ 2000 లకే చేస్తామన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్షలు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్యవేక్షిస్తారన్నారు. డాక్టర్ల సలహమేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేశారు.ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి , అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు.

# బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ జరగాలి - మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ జరగాలని దీనికి హైదరాబాద్ పెద్దన్న పాత్ర పోషించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో జరిగిన టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణకు మా ఎంపీలు అందరం మద్దతుగా ఉంటామన్నారు. బీఎస్ఎన్ఎల్ గొప్ప సంస్థగా ఎదగడానికి కావాల్సిన ప్రణాళికలను రూపొందించాలని టెలికాం విభాగంలో మేమే సుప్రీం అనే భావనకు బీఎస్ఎన్ఎల్ రావాలన్నారు. తాడు బొంగరం లేని సంస్థలు ఎదుగుతున్నప్పుడు, ఇన్ని ఆస్తులు ఉండి, ఇంతమంది మాన్ పవర్ ఉన్నప్పుడు మనం ఎందుకు ఎదగడం లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు బాగుపడాలనేది ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన అని చెప్పారు. మనం ఎలక్ట్రానిక్ యుగంలో ఉన్నామని గవర్నమెంట్ పాలసీలు ఎలా ఉన్నా మీ ఇన్నోవేషన్, కమిట్మెంట్, ప్రయత్నం ఉండాలని అది ఉంటే మీకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. లాభనష్టాల కోసం కాకుండా సర్వీస్ ఓరియెంటేషన్ తో పనిచేసే సంస్థ బీఎస్ఎన్ఎల్ అన్నారు.

# కలెక్టరును కలిసిన ఏపీ ఎన్జీవో సంఘ నేతలు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ

## కలెక్టరు చేతుల మీదుగా మహిళలకు క్రీడా పోటీలు




**కాకినాడ, ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మార్చి 8న జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ ఎన్జీవో సంఘ నేతలు జిల్లా కలెక్టరు షాన్ మోహన్ ను కలిసారు. మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహణతోపాటు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు కలెక్టరు సానుకూలంగా స్పందించారు.అలాగే మహిళలకు ఆటల పోటీలు నిమిత్తం మార్చి 5, 6 తేదీలలో రెండు రోజులు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు దినములుగా ప్రకటించేందుకు కూడా అనుమతి ఇచ్చారు.ఈ ఆటల పోటీలను స్పోర్ట్స్అథారిటీ ఆఫ్ ఇండియా గ్రౌండ్స్ లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు కూడా అంగీకరించారు.ఈ మేరకు అనుమతి కొరకు జిల్లా కలెక్టరును కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీఓ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు,కార్యదర్శి పేప కాయల వెంకటకృష్ణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి వై.పద్మామీనాక్షి, ఉపాధ్యక్షులు సరేలే చంద్ర రావు,జిల్లా ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు సుజాత, కన్వీనర్స్ దేవి,దుర్గా, లక్ష్మీ, భారతి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గురువారం ఇంద్రవెల్లి మండలం లోని ప్రాధమిక అరోగ్య కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భం లో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ తో పాటు సిహెచ్ఓ సందీప్,పిహెచ్ ఎన్ జ్యోతి, సూపర్వైజర్ సురేష్ , ఎంఎల్ఎచ్.పి పూజ లు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజర్ అవడం తో షోకాజ్ నోటీసులు జారీ చేశారు.అదనపు డీఎంఎచ్ ఓ మనోహర్ తో ఫోన్లో మాట్లాడుతూ విధులకు గైర్హాజరైన వారి పై ఆరా తీశారు.ఆసుపత్రి లోని మెడిసిన్ స్టోర్ రూమ్,ఒపి తో పాటు ప్రసవాల గది,ప్రాథమిక పరీక్ష గది,ఈసీజీ గదులను,ఏఆర్ యు,ఎ.ఎస్.వి,టీటీ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయా లేదా,ఐరెన్ పోలిక్ మాత్రలు పాఠశాలల లో ప్రతి వారం అందించాల్సి ఉంటుందనీ, విద్యార్థులకు ఇరన్ పోలిక్ మాత్రలు ఇస్తున్నారా లేదా, తదితర వివరాలను డాక్టర్ పూజిత ను అడిగి తెలుసుకున్నారు.అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి రిజిస్టర్ లో సంతకం చేసిన ప్రకారం వైద్యులు,సిబ్బంది ఉన్నారా,లేరా ? పరిశీలించి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వారికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి నరేందర్ ను ఆదేశించారు.ఆస్పత్రిలో వైద్య సేవల కోసం వచ్చిన రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, రజినీకాంత్,డీఎంఎల్టీ అన్సారి, తదితరులు ఉన్నారు.

# భళా హస్విన్‌బాబు..... యాక్టింగ్‌లో అదుర్స్



ఏ పాత్రల్లోనైనా ఒదిగిపోయి జీవించేలా నటించే సత్తా... వారసత్వంగా వచ్చిన నటన, సిఫార్సులతో కాకుండా తమ సొంత ప్రతిభతో రాణించేందుకు ముందుకు దూసుకెళ్లే తత్వం...మాటతీరు, అభినయం, వ్యక్తీకరణలు అదుర్స్ అనేలా ఉంటున్నాయి. "అన్నా..రేయనకా పగలనకా..మా పొట్టికూటికోసం సంపాదించుకున్న పైసలన్నీ మీరు అధికారంతో... రాక్షసతత్వంతో మా దగ్గర నుంచి లాక్కోవాలని చూస్తే ఊరుకోము. మా అమ్మమీద ఆన. వీడు బుడ్డోడు కదే ఏమి చేస్తాడు. నేను కండలు తిరిగిన వీరుడ్ని..శూరుణ్ణి అని నా మీద చెలరేగిపోవాలని చూస్తే...నా మీద చెయ్యివేయి చూడు..ఇక్కడ వందమంది చేతులు లేస్తాయి. నాలా పోరాడే సత్తా నీలో వుంటే నీతో తన్నులు తినే ధైర్యం నాలో ఉంది. పోరాడతావా? పారిపోతావా??.నీ ఇష్టం..పో..." అంటూ టాలీవుడ్ బాలనటుడు పుప్పాల సాయి హస్విన్ చెబుతున్న డైలాగులు సోషల్‌మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. విజయవాడకు చెందిన బాలనటుడు పుప్పాల సాయి హస్విన్ నటనలో దుమ్ముదులిపేస్తున్నాడు.ఇతడి వయస్సు కేవలం పది సంవత్సరాలు మాత్రమే. తాను మొదటితరగతిలో ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకూ ఐదు షార్ట్‌ఫిలిమ్స్‌లో నటించాడు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపును పొందాడు. చూడటానికి చిన్న పిల్లాడిలా కనిపిస్తున్నా చిచ్చరపిడుగే. ఒకటో తరగతి చదివే రోజుల్లోనూ మూవీ చేశాడు. అప్పుడు ఏమీ ఊహ తెలియని వయస్సు. కానీ ఆ మూవీ ఎన్నో అవార్డులను సైతం గెల్చుకుంది. ఇప్పుడు తన జర్నీ షార్ట్ ఫిలిమ్స్ వైపు మళ్లించారు. సరికొత్తగా వీటిలో పాత్రలు పోషిస్తూ 'భలే బాలుడు' అంటూ అందరి చేతి శభాష్ అనిపించుకుంటున్నారు. '143 ఎంఎం' అనే సినిమాలో కూడా ఓ మంచి క్యారెక్టర్ చేశాడు. హస్విన్‌బాబు యాక్టింగ్‌తో విరగదీస్తుండటంతో పనిచేసిన ప్రతి డైరెక్టర్ చాలా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఎందుకంటే ఎలాంటి డైలాగ్ ఇచ్చినా, పవర్‌ఫుల్ డైలాగులు, సెంటిమెంట్ డైలాగులైనా వెంటనే పట్టేసి క్షణంలో డైలాగ్ డెలివరీ చేయటంతోపాటు యాక్టింగ్ చేసి చూపించటం హస్విన్‌బాబులో మరో ప్రత్యేకత. ఇంకో మరో ప్రత్యేకత కూడా ఉంది. కంటెంట్ చెబితే చాలు దానికి అనుగుణంగా పాత్రల పేర్లు చెప్పేయటం, వాటికి అనుగుణంగా పంచ్ డైలాగులు విసరటంలో కూడా ఈ బాలుడు దిట్ట.

**సరికొత్త అవకాశాలతో మున్ముందుకు...**

త్వరలో విడుదల కానున్న 143 ఎంఎం సినిమాలో నటించాడు. ఇందులో ఎక్కువ నిడివిలో ఆయన క్యారెక్టర్ సాగుతుంది. మాటల్లో స్పష్టత, డైలాగుల డెలివరీలో వేగం, కంటెంట్ చెబితే దానికి అనుగుణంగా ఎలాంటి సందర్భానికైనా పంచ్ డైలాగులతో అలరిస్తాడు. ఈ పదేళ్ల కుర్రాడు ఇప్పుడు ఏకంగా పలు సినిమాల్లో అవకాశాలు రావటంతో యాక్టింగ్‌తో దూసుకుపోతున్నాడు.ఇప్పటికే ఐదు షార్ట్ ఫిలిమ్స్ కూడా నటించాడు. తండ్రి అమ్మ రమేష్ దర్శకుడు, కొరియోగ్రాఫర్ కావటంతో చిన్నప్పటి నుంచే యాక్టింగ్‌లో మెళకువలు నేర్చుకుంటున్నాడు. ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరులో ఓ వెబ్‌సిరీస్ 12 ఎపిసోడ్లకు సంబంధించిన షూటింగ్‌లో ఈ కుర్రాడు తన యాక్టింగ్‌తో అదరగొట్టాడు. రాబోయేకాలంలో మంచి అవకాశాలను అందుకుని రాణించాలని ఆశిద్దాం.... బాల నటుడు హస్విన్‌బాబు ను ఎవరైనా సంప్రదించాలనుకుంటే సెల్ : 8179 134 292 మాట్లాడొచ్చు. పిల్లలతో తెరకెక్కించిన సినిమాలు బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు చేస్తుండటంతో నిర్మాతలు, దర్శకులు ఆ దిశగా ప్రోత్సహిస్తున్నారు.'లక్కీ భాస్కర్' సినిమాలో మెరిసిన రిత్విక్, సుకుమార్ తనయి సుకఅతి శాంతి 'గాంధీతాత చెట్టు'లో, డాకు మహారాజ్ సినిమాలో ప్రేక్షకులను మెప్పించిన బాల నటి 'గగనగీతిక', సంక్రాంతికి వస్తున్నాంలో నటించిన రేవంత్ పవన్ సాయి సుభాష్ (బుల్లిరాజు) మాదిరిగా పుప్పాల హస్విన్‌సాయి రాణించాలని కోరుకుందాం.

-వార్తా ప్రభా ప్రతినిధి, జి.కొండూరు

# హజ్ వెళ్లే యాత్రికులకు అవగాహన సదస్సు




**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) .** పవిత్ర హజ్ యాత్రలో నిర్దిష్ట నియమాలు పాటిస్తూ ఆరాధన భావం కలిగి ఉంటేనే హజ్ పరిపూర్ణం అవుతుందని ప్రధాన శిక్షకుడు మౌలానా సయ్యద్ మజ్హర్ ఖాస్మీ సూచించారు.హజ్ యాత్ర సందర్భంగా పూర్తి నియమ నిబంధనలు పాటిస్తేనే అల్లాహ్ సంతుష్టుడౌతాడని సూచించారు. అత్యంత పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్ళామా? వచ్చామా? అని కాకుండా అల్లాపై పూర్తి విశ్వాసంతో నమ్మకంతో వెళ్లాలన్నారు.అలాంటప్పుడే హజ్ యాత్ర సార్థకం అవుతుందని పేర్కొన్నారు.ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు నియమ నిబంధనల గురించి ఆయన గురువారం పట్టణంలోని సెంటర్ గార్డెన్ లో నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ షాహిద్ అహ్మద్ తవక్కల్,ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఆఫీస్ ఉద్దీన్, జనరల్ సెక్రెటరీ ఎంఎ హసీబ్, కోశాధికారి జఫీ ఉల్లాఖాన్, మహమ్మద్ మోసిన్,అబ్దుల్ నసీం, ఫరూక్ అహ్మద్,నూర్ ఖాన్, నహీద్,మొహమ్మద్ అబ్దుల్ కలీం,హఫీజ్ మంజూర్ ఆహమ్మద్,తదితరులు పాల్గొన్నారు

# మంచి జరుగుతుందనే కూటమికి ఓట్లు వేశారు : ఎమ్మెల్యే వెనిగండ్ల

- తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వంపై పట్టభద్రులు నమ్మకం ఉంచారు : కూటమి నేతలు
- ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిపై ఎమ్మెల్యే రాము, కూటమి పార్టీల నేతల స్పందన..







**గుడివాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** రాష్ట్రానికి ప్రజలకు మంచి జరుగుతుందనే ఆశయంతో పట్టభద్రులు కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేశారనీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో 69 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడంతో హర్షం వ్యక్తం చేసారు. సీఎం చంద్రబాబు సూచనలతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటినుండి.. నేడు పోలింగ్ వరకు కూటమి క్యాడర్ ఎంతో కష్టపడ్డారు. వైసీపీ ముసుగులో పోటీ చేస్తున్న లక్ష్మణరావుకు పరాభవం తప్పదన్నారు. ఆయనకు 20 శాతం ఓట్లు రావడం గగన మన్నారు. పట్టభద్రులందరూ ఏకపక్షంగా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతు తెలిపారన్నారు. పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొన్న పట్టభద్రులకు ధన్యవాదాలు అలాగే కూటమి శ్రేణులు అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 80శాతం ఓట్లు కూటమి అభ్యర్థికే దక్కుతాయన్నారు. లక్ష్మణరావు వైసీపీ ముసుగును పట్టభద్రులు గుర్తించారన్నారు. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా విజయానికి కృషి చేశామని, అలాగే గుడివాడ నియోజకవర్గంలో ఏ ఎన్నిక జరిగిన కూటమి విజయానికి జనసేన కష్టపడుతుందన్నారు. గుడివాడ నియోజకవర్గ పరిశీలికురాలు నూకాలమ్మ యాదవ్ మాట్లాడుతూ 70శాతం ఓట్లు పోల్ అయ్యాయంటే.. అది ఎమ్మెల్యే రాము.. కూటమి శ్రేణుల కృషి ఫలితమే అన్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుడివాడ కూటమి నాయకత్వం ఎంతో సమన్వయంతో పనిచేశారన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టభద్రులందరూ ఎంతో కసితో ఓట్లు వేశారని.. ఆలపాటి రాజా అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని అన్నారు. గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ లక్ష్మణరావుకు టీచర్స్ యూనియన్లు కూడా మద్దతుగా నిలవలేదని, ఉపాధ్యాయులు కూడా కూటమికి మద్దతుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నూకాలమ్మను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళీ, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, షేక్ జానీ, న్యాయవాదులు బాజిఖాన్, వీరయ్య, అడుసుమిల్లి శ్రీనివాస్, కంచర్ల సుధాకర్, అల్లాడ శ్రీనివాస్, నిమ్మగడ్డ సత్యసాయి, చీకటి శేషగిరి, షేక్ రబ్బానీ, షేక్ ఇబ్రహీం, శ్రీనివాస్, తెలుగు మహిళలు, మరియు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిషప్. శ్యాంబాబును సన్మానించిన పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ దైవసేవకులు



**గుడివాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ డివిజన్ గౌరవ సభ్యులు రెవ. భక్తరాజు 62 వ పుట్టినరోజు సందర్భంగా నాగవరప్పాడులో దైవ సేవకుల ఉదయకాల ప్రార్ధన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 సంవత్సరాల దైవ సేవ పరిచర్య, 25 సంవత్సరాల పత్రిక జర్నలిస్టుగా కొనసాగుతున్న బిషప్. రెవ. డాక్టర్. జి. శ్యాంబాబును బిషప్ అభిషేకం పొందిన సందర్భంగా రెవ.డి. భక్తరాజు కుటుంబ సభ్యులతో ఎపి. పాస్టర్స్ ప్రేయ-ర్ ఫెలోషిప్ నాయకులు ఘనంగా సన్మానించారు. గుడివాడ దైవ సేవకులు రెవ. డి. భక్తరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ యెహేజ్కేలు, స్టాన్లీ, సునీల్ కుమార్, నాగభూషణం, సత్యం విజయకుమార్, త్యాగరాజు, పలువురు పట్టణ దైవ సేవకులు పాల్గొన్నారు.

## గుమ్మడికాయ కొట్టిన బీవీ రత్నం వందేమాతరం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** గ్రామీణ నేపథ్యంలో వాస్తవ సమకాలీన రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా నిర్మిస్తున్న బివి రత్నం వందేమాతరం మూవీ పూర్తి కావడంతో గుమ్మడికాయ కొట్టటం జరిగింది. డబ్బింగ్ సంతృప్తికరంగా ఉన్నదని డిజిటల్ ఎఫెక్ట్ బాగా వచ్చిందని ఎడిటింగ్ మరియు డబ్బింగ్ బి నాగేంద్రబాబు మీడియా సమావేశంలో తెలియజేశారు.

## చెరువులో పడి యువకుడు మృతి



**మైలవరం,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** బహిర్భూమికని ఇంటి సమీపంలో ఉన్న చిన్న చెరువు కట్ట కి వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులోకి జారి పడిపోయి ఊపిరి ఆడక యువకుడు మృతి చెందిన ఘటన మైలవరం గ్రామంలో ఈ నెల 26వ తేదీ బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలవరం గ్రామానికి చెందిన ఉయ్యాల శ్రీనివాసరావు(29) ఫిబ్రవరి 26వ తేదీ రాత్రి బహిర్భూమికి అని ఇంటి సమీపంలోని చిన్న చెరువు కట్ట కి వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువు లోకి జారి పడిపోయి ఊపిరి ఆడక చనిపోయాడు. మృతుడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం ఎస్. ఐ కె. సుధాకర్ తెలిపారు.

## కన్నుల పండుగగా శివ పార్వతుల కళ్యాణం..




కె సాయి మేధాశ్రీ బృందం భరత నాట్య ప్రదర్శన....

**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి మరియు అంభి కేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం రాత్రి 10-30 నిముషాలకు శివ పార్వతుల కళ్యాణం భక్త జనుల మధ్య కన్నుల పండుగగా జరిగింది,కళ్యాణ పీటలపై వత్సవాయి మండల ము లోని కాకర వాయి, గ్రామానికి చెందిన దొడ్డా రంగారావు, శృ తి దంపతులు,పెనుగంచిప్రోలు కు చెందిన కర్ల ఆదిత్య, సాయి భవ్య, దంపతులు చేతులు మీదుగా కళ్యాణం నిర్వహించడం జరిగింది,ముందుగా స్వామి వారికి మేలు కొలిపి రుద్రాభిషేకములు నిర్వహించారు.స్వామి వారిని అమ్మ వార్లను పెండ్లి కుమారులుగా చేసి సాయంత్రం7-30 నిముషాలకు ఆంజినేయ్యా స్వామి దేవాలయం నుండి స్వామి వారి మహిళా బృందాల కోలాట బృందాలతో ఊరేగింపు గా బయలు దేరారు. రాత్రి 9 గంటలకు తూర్పు బజారు వినాయకుడి గుడ్డి వద్ద నుండి అమ్మ వారి ఊరేగింపుతో ఆళ్ల పాటి కాంప్లెక్స్ వద్ద స్వామి వారి అమ్మ వారి ఊరేగింపును కలుపు కొని, ఆలయానికి చేరుకోగా రాత్రి 9-30 నిముషాలకు శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు వంశీకులు అయిన వాసిరెడ్డి. బేనార్జీ ఇంటి వద్ద నుండి 32 సంవత్సరాలనుండి పసుపు,కుంకుమ, తలంబ్రాలు, మంగళసుత్రాలు ఊరేగింపుగా మేళ్ల తాళాలు, మంగళవాయి ద్యాలతో ఆలయానికి తెచ్చి శివపార్వాతుల కళ్యాణం భక్తులు మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణం లో పీటలపై దొడ్డా రంగారావు, శృతి దంపతులు, కర్ల ఆదిత్య సాయి భవ్య, దంపతులు కూర్చు న్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శివరాం బట్ల విశేశ్వర రావు, భాస్కర శర్మ లు అయ్యాప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బేనార్జీ . చింతల సీతా రామాయ్య, గజ్జి కృష్ణ మూర్తి,కాకాని. శ్రీను, చుంచు రమేష్ బాబు,కొలిపాక, బ్రాహ్మం, నల్లపునేని వెంకటనారాయణ, కాకాని, వెంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు భక్తులను అల్లరింప జేశాయి..

## రంగ రంగ వైభవంగా చంద్రశేఖరుని కళ్యాణం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో వేద మంత్రల మధ్య రంగ రంగ వైభవంగా జరిగిన కళ్యాణాన్ని వందలాది మంది వీక్షించారు. కళ్యాణ అనంతరం స్వామివారి ఆశీస్సులతో పాటు తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- ఏకపక్షంగా జరిగిన ఓటింగ్ ● అయినా ఎక్కడో అనుమానం



**పెడన,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణాజిల్లా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలికి బుధవారం నాడు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటింగ్ దాదాపు ఏకపక్షంగా జరిగిన ట్టుగా తెలుస్తుంది. ఉదయం నుంచి కూడా కూటమి నాయకులు నిర్వహించిన శిబిరాలు (పట్టణం మండలం నాయకులు వేరువేరుగా శిబిరాలు) కళకళలాడాయి. ఓటర్లను తీసుకువచ్చి పోలింగ్ చేయించే విషయంలో కూటమి నాయకులు సక్సెస్ అయ్యారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లను కూటమి నాయకులు బాగానే "ఆదరించారు ". ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తోపాటు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ కూడా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఇలా ఉండగా జిల్లా వ్యాప్తంగామొత్తం 63,114 మంది ఓటర్లకు గాను 68.2% వోటింగ్ నమోదయింది. అలాగే నియోజకవర్గం స్థాయిలో 76.70 శాతం ఓటింగ్ నమోదు అయింది.

## అవనిగడ్డ పంచాయతీలో రూ 8,09,695 ల అవినీతిపై డిపిఓను నివేదిక కోరిన లోకాయుక్త జస్టిస్ .

- సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ చొరవతో కదులుతున్న అవినీతి డొంక.

**అవనిగడ్డ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డ మేజర్ గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ యాజమాన్యం లోని శ్రీ తంగిరాల వీర రాఘవయ్య షాపింగ్ కాంప్లెక్స్ షాపు అద్దె దారుల నుండి అద్దెలు వసూలు చేసి సదరు మొత్తాన్ని పంచాయతీ నిధులకు జమ చేయకుండా రూ 8,09,695లు ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడిన ఘటనపై అప్పటి పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు అవినీతిపై నివేదిక సమర్పించాలని కృష్ణా జిల్లా పంచాయతీ అధికారిని రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.రజనీ ఆదేశాలు జారీచేశారు.కృష్ణాజిల్లా ఉయ్యూరు కు చెందిన సామాజిక కార్యకర్త, ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత జంపాన శ్రీనివాస్ గౌడ్ ఈ ఏడాది జనవరి 27న అవనిగడ్డ గ్రామ పంచాయతీలో ప్రజాధనం దుర్వినియోగం, అవినీతిపై లోకాయుక్త లో చేసిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త జస్టిస్ పి.రజని కృష్ణా జిల్లా డిపిఓను నివేదిక సమర్పించాలని ఉత్తర్వులు జారీచేశారు.అవనిగడ్డ గ్రామ పంచాయతీలో రూ 8,09,695ల నిధుల దుర్వినియోగం పై లోకాయుక్తను ఆశ్రయించి కార్యదర్శి అవినీతి డొంక కదిలించిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు.

## కొనసాగుతున్న బర్నబాస్ సజ్జ సేవా కార్యక్రమాలు..



**గుడివాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడివాడ గాస్పుల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ అధినేత దైవజనులు బర్నబాస్ సజ్జ జీవనరాణి 49వ వివాహ వార్షికోత్సవ దైవ పరిచర్యలో అడుగుపెట్టి 50 వసంతాలు ప్రారంభమైన సందర్భంగా ఫిబ్రవరి 14వ తారీకు నుండి మార్చి 1వ తారీకు వరకు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో గురువారం శాంతి వృద్ధాశ్రయంలో 30 మందికి భోజనపానాలు సిద్ధపరిచారు. అలాగే పెదపారుపూడి హ్యాపీ హోమ్ వృద్ధుల ఆశ్రమంలో 75 మందికి భోజనాలు పాణాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాత్రి జరిగిన పాటల పోటీల్లో ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు 12 గంటల్లో 350 పాటలు పాడి దేవుని నామాన్ని ఘనపరిచారు. ప్రత్యేక పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని దైవ దీవెనలు పొందియున్నారు.

## ప్రశాంతంగా ఎంఎల్ సి ఎన్నికల పోలింగ్..

- ఓటుహక్కు వినియోగించుకున్న ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్ సి ఎన్నికల పోలింగ్ అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఎన్నికల్లో తన ఓటుహక్కు వినియోగించుకున్నారు.చల్లపల్లిలో టిడిపికి పెద్దదిక్కుగా ఉన్న సజ్జా చలపతిరావు తెల్లవారుజామునుంచే కూటమి శ్రేణులను అప్రమత్తం చేసి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్, ఆర్టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు,నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి కె.పట్టాబి , పరిశీలకులు కె.శ్రీనివాసరావు తదితరులు విస్తృతంగా పర్యటించి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.



## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్

పోలింగ్ సరళి పెరగడంలో ముఖ్య భూమికపోషించిన యూనిట్ ఇన్చార్జి, కూటమి నాయకులు



**కంకిపాడు,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి ఉదయం నుంచి క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళి ఉదయం నుంచి మధ్యాహ్నం సమయం వరకు మందకొడిగా సాగిన మధ్యాహ్నం నుంచి పట్టభద్రులు పోలింగ్ కేంద్రానికి అధిక సంఖ్యలో తరలిరావడంతో పోలింగ్ శాతం భారీగా పెరిగింది. మండలంలో మొత్తం పట్టభద్రులు, ఉద్యోగస్తులు తమ ఓటుహక్కును జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లు 131,132,133లలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కంకిపాడు పరిధిలో మొత్తం 2090మంది ఓటర్లు ఉండగా మొత్తం 1526 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. దీనికి గాను 72.8శాతం ఓటింగ్ సరళి నమోదైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ నిర్వహించిన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. గత ఎన్నికల పోలింగ్ శాతం కంటే ఈ సారి ఎన్నికల్లో దాదాపుగా 21శాతం పోలింగ్ పెరిగింది. దీనికి ప్రధాన కారణం ఉద్యోగస్తుల కన్నా.. యువ పట్టభద్రులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకున్నారు. దీనికి ప్రధాన కారణం కూటమి నాయకులు గత 20 రోజులుగా చేసిన కృషికి నిదర్శనమే పోలింగ్ సరళి పెరగడానికి కారణం. కంకిపాడు పట్టభద్రులు ఓటర్లు మొత్తం 593 ఉండగా కంకిపాడు గ్రామ యూనిట్ ఇన్చార్జి కాకుమాను రమేష్ బాధ్యతలు తీసుకొని నిరంతరం కూటమి నాయకులను సమన్వయం చేసి ప్రచారం నిర్వహించారు. అదేవిదంగా మండలంలోని ప్రతి గ్రామంలోని కూటమినాయకులను ఎప్పటికప్పుడు బూత్ ఏజంట్లను, ప్రతి కార్యకర్తకు 30 మంది ఓటర్లను బాధ్యతగా అప్పగించి వారు ఓటింగ్ సరళిలో పాల్గొనే విధంగా చర్యలు చేపట్టడంవలన కూటమి అభ్యర్థి ఆలపాటిరాజేంద్ర ప్రసాద్ వైపు యువ పట్టభద్రులు మొగ్గు చూపినట్లుగా విశ్వసనీయ సమాచారం. ప్రధానంగా వామపక్షాలు, టీచర్స్ సంఘాలు ప్రతిపాదించిన కెఎస్ లక్ష్మణరావు, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మధ్య పోటీ జరిగినట్లుగా ఎన్నికల సరళి కనబడుతోంది.

## నూజివీడు ఆర్జీయుకెటిలో ఆటోడెస్క్ ఇన్వెంటరీ వర్క్ షాప్



**నూజివీడు,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** టెక్‌జైట్ 25 కార్యక్రమంలో భాగంగా RGUKT నూజివీడు ట్రిపుల్ ఐటీలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో "ఆటో డెస్క్ ఇన్వెంటరీ" వర్క్‌షాప్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీ. లీలా కృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ఉగ్యాన్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ జైరామ్ (RGUKT పూర్వ విద్యార్థి), మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ యు. పావని, వర్కషాప్ కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ అహమ్మద్ బాషా అతిథులుగా పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులకు 2D స్కెచింగ్, 3D మోడలింగ్ & అసెంబ్లీ, మిషన్ డ్రాయింగ్, GD&T టూల్స్ పై ప్రత్యక్ష అనుభవాన్ని అందించారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించిందని విభాగాదిపతి పావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగ అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- జి.కొండూరు మండలంలో పోలైన ఓట్లు 73.48 శాతం
- మైలవరం మండలంలో పోలైంది 64.64 శాతం
- జి.కొండూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**మైలవరం,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మైలవరం,జి.కొండూరు మండలాల్లో సోమవారం ప్రశాంతంగా జరిగింది.ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగ్గా,మైలవరం మండలంలో 64.64 శాతం నమోదు కాగా జి.కొండూరు మండలంలో 73.48 శాతం నమోదయ్యింది.కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 4 గంటల తర్వాత కేంద్రాల్లో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు.మైలవరంలో 4, జి.కొండూరు మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరిగింది. ఈ రెండు మండలాల్లో 1443 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారు.మైలవరం మండలంలో 2605 మంది ఉండగా వీరిలో పురుషులు 1563 మంది , మహిళా ఓటర్లు 1041 మంది, ఒక ట్రాన్స్ జెండర్ ఓటరు ఉన్నారు.సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియగా 1030 మంది పురుషులు, 654 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు వినియో గించుకున్నారు.అలాగే జి.కొండూరు మండలంలో 1738 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 1062 మంది , మహిళా ఓటర్లు 675 మంది, ఒక ట్రాన్స్ జెండర్ ఓటరు ఉన్నారు.పోలింగ్ ముగిసే సమయానికి 799 మంది పురుషులు,478 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు వినియో గించుకున్నారు.వేసవి అయినప్పటికీ మండుటెండలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు.ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉండటంతో, 4 గంటల తర్వాత పోలింగ్ కేంద్రాల గేట్లను మూసివేశారు. ఆ సమయంలోగా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు.ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నుంచి టీడీపీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పి డి ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కె.ఎస్.లక్ష్మణరావు పోటీ చేసిన విషయం తెలిసిందే.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ:** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ గురువారం సందర్శించారు. ఎంత శాతం ఓట్లు పోలయ్యాయి,తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.పోలింగ్ సరళికి సంబంధించిన సీట్ల ను పరిశీలించారు.

# గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ

- బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, భద్రత కల్పనే సీఎంచంద్రబాబు లక్ష్యం
- రాష్ట్ర సచివాలయం నుంచి పర్యవేక్షణ
- మరుగుదొడ్లు, బాత్ రూమ్ లు, మెనూపై రోజు ఫొటోలు పంపాల్సిందే
- స్టడీ అవర్ల నిర్వహణపైనా క్లిక్ మనిపించాల్సిందే
- మంత్రి సవిత ఆధ్వర్యంలో ఫొటోల పరిశీలన
- ప్రభుత్వ అప్రమత్తతతో ఎంజేపీ స్కూళ్లో అత్యుత్తమ ఫలితాలు
- ఏటా గురుకులాల సీట్లకు పెరుగుతున్న డిమాండ్







**అమరావతి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** బీసీ బిడ్డల చదువుపై సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. నాణ్యమైన విద్య అందించడమే కాకుండా ఆహార, వసతి భద్రత కల్పించేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. వెనుకబడిన తరగతులను అన్ని రంగాలతో పాటు విద్యలోనూ ముందుకు తీసుకురావాలన్న లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు శ్రీకారం చుట్టారు. పేదరికంతో బీసీ బిడ్డలు విద్యకు దూరం కాకుడదన్న సదుద్దేశంతో ఎన్టీఆర్ హాస్టళ్లను, గురుకులాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీ విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 108 ఎంజేపీ స్కూళ్లు ఉండగా, వాటిలో 106 టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయి. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి టీడీపీ ప్రభుత్వాలు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నాయో ఇట్టే అర్థమవుతుంది. కేవలం గురుకులాల స్థాపనతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, భోజన, వసతితో పాటు నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకుంది. విద్యార్థులకు భద్రతకు భరోసా కల్పించేలా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం గురుకులాల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయిస్తోంది. పరిశుభ్రమైన తాగునీటిని అందించడానికి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. దీంట్లో భాగంగా ఇప్పటికే పలు గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో స్టడీ అవర్లు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తోంది. తొలి విడతగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25 గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేశారు. త్వరలో మిగిలిన పాఠశాలల్లోనూ ల్యాబ్ లు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ విద్యార్థులకు వెచ్చించే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ చేయిస్తోంది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో గురుకుల కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయం నుంచి పర్యవేక్షణ చేస్తున్నారు. గురుకులా నిర్వహణపై ప్రతి ఎంజేపీ స్కూల్ నుంచి ఏ రోజుకారోజు వాట్సాప్ ద్వారా ఫొటోలు తెప్పించుకుంటున్నారు. ఫొటోలు పరిశీలిస్తూ.. నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే సరిదిద్దేలా సూచనలు చేస్తున్నారు. నిరంతరం పకడ్బందీ పర్యవేక్షణతో ఎంజేపీ స్కూళ్ల నిర్వహణపై ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.

**రోజూ ఫొటోలు పంపాల్సిందే...** బీసీ విద్యార్థుల భద్రతకు చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తోంది. దీనిలో భాగంగా గురుకులా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు జిల్లా అధికారులు తరుచూ విజిట్ చేస్తున్నా... స్వయంగా గురుకుల సిబ్బందే బాధ్యత వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మరుగుదొడ్లు, బాత్రూమ్ లు, పరిసరాల శుభ్రత, మెనూ అమలు, ఆహార్యం నాణ్యత, స్టడీ అవర్ల నిర్వహణ ఇలా అన్నింటిపైనా వాట్సాప్ ద్వారా ఫొటోలను నేరుగా గురుకుల కార్యదర్శికి పంపేలా ఆదేశాలు జారీచేసింది. ప్రతి రోజూ శుభ్రపరిచిన మరుగుదొడ్లు, బాత్ రూమ్ ల ఫొటోలను గురుకులాల వార్డెన్లు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి, సిబ్బంది వాటిని రుచి చూసిన తరవాత విద్యార్థులకు అందిస్తారు. ఈ ఫొటో కూడా పంపాల్సి ఉంటుంది. స్టడీ అవర్ల నిర్వహణతో విశ్రాంతి గదుల శుభ్రతపైనా కూడా ఫొటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫొటోలను మంత్రి సవిత, గురుకుల కార్యదర్శి మాధవీలత ఎప్పకప్పుడు పరిశీలిస్తూ, తగిన సలహాలు సూచనలు అందజేస్తుంటారు.

**గురుకుల సీట్లకు విపరీతమైన డిమాండ్..** కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ బిడ్డలకు ఎంజేపీ స్కూళ్ల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తోంది. నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనతో ప్రతి ఏటా టెన్త్, ఇంటర్, డిగ్రీలో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు రాబడుతున్నాయి. ముఖ్యంగా టెన్త్ లో ఏటా వంద శాతం మేర ఫలితాలు వస్తున్నాయి. ఎంజేపీ విద్యార్థులు విద్యలో రాణిస్తూనే క్రీడల్లోనూ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. ఎందరో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటుతున్నారు. దీంతో ఎంజేపీ స్కూళ్లలో తమ పిల్లలను చేర్చడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏటా ఎంజేపీ స్కూళ్లలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ ల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గురుకులాల ప్రవేశ పరీక్షలకు అత్యధిక మంది విద్యార్థులు హాజరవుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వస్తున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నూతన ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. గడిచిన ఎనిమిది నెలల కాలంలో పెనుకొండలోని రాంపురంలోనూ, నెల్లూరు జిల్లా ఆత్మకూరులోనూ నూతన గురుకులాల స్కూళ్లను చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టెండర్ ఓటు హక్కును వినియోగించుకున్న నూజివీడు ఓటరు

- ఎన్నికల అధికారితో మాట్లాడి ఓటు వెయ్యాల్సిందే అని పట్టుబట్టిన వనపర్ల శివ కార్తీక్





**నూజివీడు,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టెండర్ ఓటు హక్కు వినియోగించుకున్న ఓటరుగా వనపర్ల శివ కార్తీక్ నిలిచారు. నూజివీడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని 7వ నెంబరు పోలింగ్ బూత్ కు వెళ్లిన శివ కార్తీక్ కు అప్పటికే ఆ పేరుతో 152వ సీరియల్ నంబర్లో ఉన్న ఓటు పోలైనట్లు అధికారులు, ఏజెంట్లు చెప్పడంతో ఖంగుతిన్నారు. తాను అసలు ఓటు వెయ్యలేదని, ఓటు వెయ్యడానికి అవకాశం కల్పించాలని వనపర్ల శివ కార్తీక్ ఎన్నికల అధికారిని కోరడంతో, టెండర్ ఓటు వేయడానికి అవకాశం కల్పించారు. అయితే తాను ఓటు వెయ్యకుండానే వేసినట్లు ఎన్నికల అధికారి కూడా చెప్పడం బాధ కలిగించిందని శివ కార్తీక్ తెలిపారు. సాధారణ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడం సహజమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఈ విధంగా దొంగ ఓట్లు పడడం విస్మయం కలిగించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, తన పేరుతో వేరొక వ్యక్తి దొంగ ఓటు వేసినప్పటికీ టెండర్ ఓటును వేయడం జరిగినట్లు వనపర్ల శివ కార్తీక్ చెప్పారు. ఇలాంటి సంఘటనలు జరక్కుండా చూసుకోవలసిన ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరించడం బాధ కలిగించిందని వనపర్ల శివ కార్తీక్ చెప్పడం విశేషం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఈ విధంగా జరగడం ఒకింత ఆశ్చర్యం కలిగించిందని చెప్పారు.

# ఎట్టకేలకు 6 నెలల గౌరవ వేతనం పొందిన మౌజన్లు, ఇమాములు

- సీఎం చంద్రబాబు కు ముస్లిమ్ సమాజం, మైనారిటీ మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు



**అమరావతి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఇమాములు, మౌజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది ఇమాములు,5000 మౌజాన్లకు గౌరవ వేతనాలను చెల్లించేందుకు ఈనెల 18వ తేదీన ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ పూర్తయినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనాన్ని ఇమాములు, మౌజన్లకు చెల్లించడంతో రంజాన్ మాసంకు ముందుగా చంద్రన్న కానుక అందిందన్న ఆనందంలో వారు ఉన్నారని అన్నారు.వారందరి తరఫున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.

# పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్ట్ ను ఖండించిన వైయస్ జగన్

- పోసాని సతీమణి కుసుమలతను ఫోన్ లో పరామర్శించిన వైయస్ జగన్
- పోసాని అరెస్ట్ విషయంలో అండగా ఉంటామని ధైర్యం చెప్పిన వైయస్ జగన్

**అమరావతి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** సినీనటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్ ను వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఖండించారు. అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ లోని ఆయన భార్య పోసాని కుసుమలతను గురువారం ఫోన్ లో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోందని, ఈ అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణమురళికి వైయస్ఆర్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారని, కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ తరుపున న్యాయ పరంగా సహాయం అందిస్తామని, ఇప్పటికే పార్టీకి సంబంధించిన సీనియర్ న్యాయవాదులకు ఈ వ్యవహారాన్ని అప్పగించామని తెలిపారు.

# యస్ హెచ్ జీ, ఎఫ్ పి ఓ సభ్యుల ఉత్పత్తులకు అధిక ఆదాయం పొందే చర్యలు తీసుకోవాలి - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- సర్ఫ్ అధికారులు, వివిధ కంపెనీలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి.



**అమరావతి,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాదులు, రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్ పి ఓల) సభ్యుల ఉత్పత్తులకు విలువ జోడించి అదిక ఆదాయం పొందెందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. గురువారం సచివాలయంలోని ఐదో బ్లాక్ లోని తన కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, ఫాంవేద, మిల్లెట్ బ్యాంక్, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీస్, ఫ్లిప్ కార్ట్ కంపెనీలతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల సభ్యులైన మహిళలు వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, వాటికి విలువ జోడించి అత్యధిక ఆదాయం పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు. ఇందుకు అవసరమైన తగిన కార్యాచరణతో ముందుకు రావాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులకు అత్యధిక ధర పొందేందుకు తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఫామ్ వేద, బులెట్ బ్యాంక్, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీసెస్, ఫ్లిప్కార్ట్ ప్రతినిధులు రైతు ఉత్పత్తులకు విలువ జోడించి అత్యధిక ఆదాయం పొందే మార్గాలపై సమావేశంలో వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతు ఉత్పత్తి సంస్థల సభ్యుల ఆలోచనలు కనుగుణంగా వారి ఉత్పత్తులకు అధిక విలువ జోడించి, అధిక ఆదాయం పొందేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఆయా సంస్థల ప్రతిపాదనలపై చర్చించారు. త్వరలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) తో ఆయా కంపెనీలు యం ఓ యు లు చేసేందుకు సమావేశంలో నిర్ణయించారు. మహిళలు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు అధిక ఆదాయం పొందేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వారు సూచించారు ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో కరుణ, డైరెక్టర్ పద్మావతి, ఐఏఎం బెంగళూరు ప్రొఫెసర్ త్రిలోచనాశాస్త్రి, మిల్లెట్ బ్యాక్స్ సీఈవో శ్రీమతి విశాల, క్యాపిటల్ మేనేజ్మెంట్ సర్వీసెస్ సీఈవో శ్రీమతి రజిని, డైరెక్టర్ హెచ్ యస్ విశ్వనాథ్, ఫ్లిప్కార్ట్ ప్రాజెక్ట్ హెడ్ దీపూజ్యోషి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 65.69 శాతం పోలింగ్..

- 78,063 మంది ఓటర్లకుగాను 51,279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు
- అధికారులు, సిబ్బంది సమన్వయంతో పోలింగ్ ప్రశాంతం
- అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పారదర్శకంగా పోలింగ్
- పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- మార్చి 3వ తేదీన గుంటూరులో కౌంటింగ్ ప్రక్రియ
- పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేసిన అధికారులు, సిబ్బంది ప్రతిఒక్కరికీ అభినందనలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని, 65.69 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 78,063 మంది ఓటర్లకు గాను 51,279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినందున ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. మద్యం దుకాణాలు మూసివేయడం, పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం, స్థానికంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం, ప్రత్యేక తక్షణ స్పందన బృందాలు అప్రమత్తంగా ఉండటం.. ఇలాంటి చర్యలన్నీ పోలింగ్ ప్రశాతంగా ముగిసేందుకు దోహదం చేసినట్లు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో క్యూ లైన్లు పెద్దగా ఉన్నప్పటికీ అవసరమైన నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగలేదన్నారు. గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి.. ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. మార్చి 3వ తేదీన గుంటూరులో కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. పోలింగ్ సజావుగా జరగడంలో మీడియా కూడా కీలకపాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.

**క్షేత్రస్థాయిలో కలెక్టర్ విస్తృత పర్యటన..** ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా కలెక్టర్ లక్ష్మీశ ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల పరిశీలనలో నిమగ్నమయ్యారు. తొలుత విజయవాడ పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలను కొనసాగించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. జగ్గయ్యపేటలోని గెంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీరుతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను పరిశీలించారు. నందిగామతో పాటు జి.కొండూరులోనూ పర్యటించి పోలింగ్ సరళిని నిశితంగా పరిశీలించారు.

**కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్:** జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగింది. 112 పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం నుంచి కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం నిరంతర పర్యవేక్షణలో భాగమైంది. కలెక్టర్ లక్ష్మీశ కూడా సీసీసీ నుంచి జిల్లావ్యాప్తంగా పోలింగ్ సరళిని పరిశీలించారు. సహాయ రిటర్నింగ్ అధికారి, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు కంట్రోల్ రూం కార్యకలాపాల్లో భాగస్వాములయ్యారు.

# వివాహానికి సాయం కోరిన అంధ యువతికి సీఎం చంద్రబాబు రూ.5 లక్షల ఆర్థికసాయం



**అమరావతి, ఫిబ్రవరి 27 (వార్తాప్రభ) :** తన వివాహానికి సాయం కోరిన ఓ అంధ యువతికి సీఎం చంద్రబాబు రూ.5 లక్షల సాయం అందించారు. కుప్పం మండలం రాళ్లబుదుగూరుకు చెందిన ఆర్.నాగమణి దేవుడి చిన్నచూపుతో అంధురాలిగా జన్మించింది. అయినప్పటికీ ఆత్మస్థైర్యం, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంఏ వరకూ చదువుకుంది. ఆమె అంధురాలు కావడం, కుటుంబం ఆర్థికంగా బాగా ఇబ్బందుల్లో ఉండటంతో వివాహమవ్వడం భారంగా మారింది. ఆ కుటుంబ ధీన పరిస్థితిని అర్థం చేసుకుని శాంతిపురం మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన భూపతి అనే యువకుడు నాగమణిని మనువాడేందుకు ముందుకొచ్చాడు. ఇటీవల నాగమణి ముఖ్యమంత్రిని భూపతితో కలిసి వచ్చి తన వివాహానికి ఆర్థిక సాయం చేయాలని కోరింది. స్పందించిన సీఎం చంద్రబాబు వివాహ ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షలు ప్రకటించారు. బుధవారం సీఎం చంద్రబాబును కలిసి చెక్కు అందుకున్నారు. నాగమణిని వివాహం చేసుకుని తోడ్పాటుగా ఉండేందుకు ముందుకువచ్చిన భూపతిని సీఎం చంద్రబాబు అభినందించారు. కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188